


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 133 | బుధవారం 14 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 133 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 14 WEDNESDAY January 2026 PAGES : 8 Rs :2-00


### విజయ్ సినిమా విడుదలను కేంద్రం అడ్డుకుంటోంది...

## ఇది తమిళ సంస్కృతిపై దాడి: రాహుల్ గాంధీ

- విజయ్ సినిమా చుట్టూ రాజకీయ దుమారం: తమిళనాడు పర్యటనలో రాహుల్ గాంధీ స్పందన
- సీబీఎఫ్‌సీని కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని విమర్శ
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విజయ్ పార్టీకి దగ్గరయ్యే ప్రయత్నమంటున్న విశ్లేషకులు



న్యూఢిల్లీ : తమిళ స్టార్ నటుడు, రాజకీయ నేత విజయ్ నటించిన 'జన నాయగన్ష సినిమా విడుదలను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చర్యలను ఆయన ఖండిస్తూ, ఇది తమిళ సంస్కృతిపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు."జన నాయగన్ విడుదలను అడ్డుకోవాలనే ప్రయత్నం తమిళ సంస్కృతిపై దాడి చేయడమే. మోదీ గారూ, మీరు తమిళ ప్రజల గొంతును ఎప్పటికీ నొక్కలేరు" అని రాహుల్ గాంధీ 'ఎక్ష వేదికగా పోస్ట్ చేశారు. విజయ్ రాజకీయ ప్రవేశం తర్వాత వస్తున్న ఈ చివరి సినిమా విడుదలను మద్రాస్ హైకోర్టు నిలిపివేసిన సంగతి తెలిసిందే. సినిమాలో రాజకీయంగా సున్నితమైన 50కి పైగా సంభాషణలు, మాజీ సీఎం ఎంజీఆర్ ప్రస్తావన, రక్షణ దళాల చిత్రీకరణపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఈ వివాదం మొదలైంది. దీంతో చిత్ర నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.మంగళవారం నీలగిరి జిల్లా పర్యటనలో ఉన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అధికార డీఎంకేతో పొత్తుల విషయంలో విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో, రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే)కు దగ్గరయ్యే వ్యూహంలో భాగంగానే రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాడు పర్యటన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు రాహుల్‌ను 'తలైవా (నాయకుడు)' అంటూ పోస్టర్లు వేయడం డీఎంకేతో సీట్ల పంపకాల చర్చల్లో తమ బలాన్ని చాటుకునే ప్రయత్నంగా కనిపిస్తోంది.ఈ వివాదంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ స్పందిస్తూ... సీబీఎఫ్‌సీని బీజేపీ ఒక ఆయుధంగా వాడుతోందని విమర్శించారు. అయితే, బీజేపీ నేత తమిళిసై సౌందరరాజన్ దీన్ని ఖండించారు. సీబీఎఫ్‌సీ ఒక స్వతంత్ర సంస్థ అని, ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ భావప్రకటనా స్వేచ్ఛను అణిచివేసిందని ఆమె గుర్తుచేశారు.

## సార్లంకపల్లె బాధితులకు సీఎం అండ.. ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు, తక్షణ సాయం

- కాకినాడ సార్లంకపల్లె అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఇళ్లు కోల్పోయిన 38 కుటుంబాలకు కొత్త ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశం
- తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సహాయం
- డాక్యుమెంట్ల జారీకి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచన



అమరావతి: కాకినాడ జిల్లా, సార్లంకపల్లెలో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలిచారు. ఈ ఘటనపై హోంమంత్రి అనిత, ఇతర ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం సంక్రాంతి పండుగ వేళ జరిగిన ఈ ప్రమాద ంలో 38 తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమవడం పెను విషాదమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయిన 38 కుటుంబాలకు తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, బాధితులకు శాశ్వత పరిష్కారంగా కొత్త ఇళ్లను మంజూరు చేయాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. కొత్త ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు వారికి అవసరమైన వసతి, ఆహారం అందించి అండగా నిలవాలని సూచించారు.అగ్నిప్రమాదంలో కాలిపోయిన రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఇతర ముఖ్యమైన పత్రాలను తిరిగి జారీ చేసేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. బాధితులకు అందుతున్న సహాయ, పునరావాస కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. బాధితులకు ఎలాంటి లోటు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చంద్రబాబు పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీపై స్పందించిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. తమ పార్టీకి ఎవరైనా మద్దతు తెలిపితే స్వాగతిస్తామని ఆయన పేర్కొన్నారు. జనసేన ఒక రాజకీయ పార్టీ అని, ఆ పార్టీ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తే ఎలాంటి అభ్యంతరం ఉండదని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ ఎదుగుదలను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేయడానికి గులాబీ పార్టీకి అభ్యర్థులే కరవయ్యారని ఎద్దేవా చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ మంచి ఫలితాలు సాధించిందని ఆయన గుర్తు చేశారు.మున్సిపల్ ఎన్నికల్లోనూ తమ సత్తా చాటుతామని రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఎంపీలు వారి నివాసాల్లో సమావేశం కావడంలో తప్పులేదని ఆయన అన్నారు. తనకు వ్యతిరేకంగా ఎవరైనా సమావేశం అయ్యారనే విషయంపై తనకు సమాచారం లేదని ఆయన తెలిపారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పార్టీ పెడతారో లేదో తనకు తెలియదని ఆయన స్పష్టం చేశారు.

## భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 13:

భూ సమస్యలు, రెవెన్యూ అంశాలపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను తహసిల్దార్లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. నగరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని ప్రతి గదిని, దస్త్రాలను పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయానికి మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న వారి వివరాలు, ఏయే విధులు నిర్వహిస్తున్నారు అనే అంశాలపై స్వయంగా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భూములకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంపై తహసిల్దార్ ను కలెక్టర్ నిలదీశారు. రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాల విచారణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే పూర్తైన తర్వాత ఇప్పటివరకు 329 పాసు పుస్తకాలు జారీ చేయాల్సి ఉండగా, అందులో 97 పాసు పుస్తకాల విచారణ ముగిసిందన్నారు. మరో 95 విచారించాల్సి ఉండగా, 43 పెండింగ్లో ఉన్నాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వచ్చిన అర్జీలన్నింటిలో 175 మందికి సంబంధించిన భూముల ఆర్.ఓ.ఆర్. దస్త్రాల స్వచ్ఛీకరణ చేపట్టామన్నారు. నగరం మండలంలో భూముల రీ సర్వే ప్రక్రియపై ఆరా తీశారు. దస్త్రాలలో నుంచి బెల్లంకొండ వెంకటేశ్వరమ్మ అనే మహిళ అర్జీని పరిశీలించారు. ఆమెకు పెద్దవరం గ్రామంలో 70 సెంట్లు భూమి ఉండడంపై వెబ్ ల్యాండ్ లో విచారించారు. ఆ భూమికి అనుసంధానించిన ఫోన్ నెంబర్ ను ఆన్ లైన్ లో పరిశీలించిన కలెక్టర్, ఆమెకు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. మీ భూమికి రీ సర్వే జరిగిందా,... సర్వే సమయంలో ఉన్నారా,.. సర్వే సిబ్బంది ఎలా సర్వే చేశారు. మీకు ఎంత పొలం ఉంది... సాగు చేస్తున్నారా..? గతంలో పాసు పుస్తకం ఉందా,.. ఏ పంట సాగు చేస్తున్నారు. మీ భర్త ఏం పని చేస్తున్నారంటూ.. పలు ప్రశ్నలు వేసి విచారణ జరిపారు. నూతనంగా రాజముద్రతో ప్రభుత్వం జారీ చేసిన రీ సర్వే పాసుపుస్తకం మీకు అందించారా,... అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ డిజిటల్ కీ మీ చేతిలో లేకుండా ఏం చేస్తున్నారు, కనీసం తహసిల్దార్ లాగిన్ తెరవడం చేతగాకుండా ఎలా విధులు నిర్వహిస్తున్నారని తహసిల్దార్ నాంచారయ్యను కలెక్టర్ వినోద్ కుమార్ నిలదీశారు. భూ సమస్యలపై ఎన్ని అర్జీలు వచ్చాయి, ఎన్నికలకు సంబంధించిన దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, పెండింగ్లో ఎన్ని ఉన్నాయి తెలియకపోతే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తహసిల్దారుగా విధులు నిర్వహిస్తూ... డిజిటల్ కీ వాడడం తెలియకపోతే కంప్యూటర్ ఆపరేటర్లు ఏం చేస్తున్నారో ఎలా తెలుసుకుంటారని అసహనం వ్యక్తం చేశారు. ఆపరేటర్ ను పిలిపించి లాగిన్ తెరవగా భూ సమస్యలపై 600 అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. వీఆర్ఏ ఆపరేటర్ గా పనిచేయడం, డిజిటల్ కీ మరొక ఆపరేటర్ వద్ద ఉండడం పై అసహనం వ్యక్తం చేశారు. దస్త్రాలన్నింటిని డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం మీసేవ కేంద్రాన్ని పరిశీలించారు. ఆధార్ నవీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. సమాచారం అందుకున్న రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు.

## బీజేపీ ఎంపీ ఈటల, బీఆర్ఎస్ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మధ్య వాగ్వాదం

- మచ్చబొల్లారంలో రైల్వే అండర్ బ్రిడ్జి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో వాగ్వాదం
- వంతెన నిధులు తెచ్చింది తామంటే తామేనంటూ ఇరువురు నేతల వాగ్వాదం
- పోలీసుల జోక్యంతో శాంతించిన ఇరువర్గాలు



హైదరాబాద్: బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డిల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మేడ్చల్ జిల్లా మచ్చబొల్లారంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఇరువురు నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. వంతెన నిర్మాణానికి నిధులు తెచ్చింది తామంటే తామేనని ఇరువురు నేతలు వాదోపవాదనలకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో అక్కడ కొంతసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కొందరు నాయకుల మధ్య తోపులాట కూడా జరిగింది. మర్రి రాజశేఖర్ రెడ్డితో వాగ్వాదం జరుగుతున్న సమయంలో ఈటల రాజేందర్ ఆగ్రహంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## 'జన నాయగన్ష సెన్సార్ వివాదం.. 19న సుప్రీంకోర్టులో విచారణ



న్యూఢిల్లీ : తమిళ స్టార్ హీరో విజయ్ నటించిన 'జన నాయగన్ష సినిమా సెన్సార్ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. ఈ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ జారీపై మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ విధించిన స్టేను సవాల్ చేస్తూ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ పిటిషన్‌పై జనవరి 19న విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది.వివరాల్లోకి వెళితే, జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమాకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) నుంచి క్లియరెన్స్ లభించలేదు. దీంతో నిర్మాతలు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా, సింగిల్ జడ్జి వెంటనే సర్టిఫికెట్ జారీ చేయాలని ఆదేశించారు. అయితే, కొద్ది గంటల్లోనే సెన్సార్ బోర్డు అప్పీలు చేయడంతో డివిజన్ బెంచ్ ఆ తీర్పుపై స్టే విధించింది. ఈ నేపథ్యంలో నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.నిజానికి, తొలుత ఈ సినిమాను చూసిన సెన్సార్ బోర్డు ఎగ్జామినింగ్ కమిటీ, కొన్ని మార్పులతో »U/A 16+' సర్టిఫికెట్ ఇచ్చేందుకు అంగీకరించింది. నిర్మాతలు ఆ మార్పులు చేసి సినిమాను మళ్లీ సమర్పించారు. కానీ, అదే కమిటీలోని ఒక సభ్యుడు సినిమాలోని కొన్ని సన్నివేశాలు మతపరమైన మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, రక్షణ దళాలను తప్పుగా చిత్రీకరించారని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సీబీఎఫ్‌సీ చైర్‌పర్సన్ సినిమాను రివైజింగ్ కమిటీకి పంపడంతో విడుదల ప్రక్రియ నిలిచిపోయింది.ఈ సినిమాపై సుమారు రూ. 500 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు నిర్మాతల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరోవైపు, ఈ వివాదంలో తమ వాదనలు వినకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వొద్దని కోరుతూ సెన్సార్ బోర్డు సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. జనవరి 19న సుప్రీంకోర్టు విచారణ తర్వాత ఈ సినిమా భవితవ్యంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ప్రభాస్ సినిమాపై రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించింది: దాసోజు శ్రవణ్



హైదరాబాద్:పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తాజా చిత్రం 'ది రాజాసాబ్షను ఉద్దేశిస్తూ రేవంత్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ప్రభాస్ పెద్దమ్మ కలిసినప్పుడు... కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ వస్తుందని కేటీఆర్ తో చెప్పారని... దీంతో కక్షగట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 'ది రాజాసాబ్ష సినిమా టికెట్ రేట్లు పెంచుకోవడానికి లేకుండా చేశారని ఆరోపించారు. ఇది పూర్తిగా కక్షపూరిత చర్యల్లో భాగమేనని... జీవో ఇచ్చినట్టే ఇచ్చి, హైకోర్టు స్టే వచ్చేట్టు మేనేజ్ చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు."ఒక్కో హీరోకు ఒక్కో న్యాయమా? ఒక సినిమాను తిరస్కరించి, మరో సినిమాకు అనుమతి ఇవ్వడం వెనుక ఉద్దేశం ఏమిటి? సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి ప్రమేయం లేకుండానే సీఎం సొంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు" అంటూ హరీశ్ రావు మాట్లాడిన మాటలు నిజమే కదా? అని శ్రవణ్ ప్రశ్నించారు. ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు మాటల దాడులు చేయడం దుర్మార్గమని విమర్శించారు. సీఎం తన ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటున్నారని... ఏమాత్రం ఆత్మగౌరవం ఉన్నా కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# వాత్సల్య ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులకు అన్నదానం,దుప్పట్ల పంపిణీ




**కొవ్వూరు**

ఆసరా లేని వృద్ధులను ఒకచోట ఉంచి, వారి దైనందిన జీవితంలో ఎదురయ్యే కష్టాలను తమవంతుగా సేవలందిస్తూ దాతల సహకారంతో ఓల్డ్ ఏజ్ హోమ్ నడపడం అభినందనీయమని వారాహి సిల్క్స్ ఎండి డాక్టర్ మద్దుల విజయ అన్నారు. కొవ్వూరులోని వాత్సల్య ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులతో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు మరింత మంది ముందుకు వచ్చి తోడ్పాటు అందించాలన్నారు.ఈ సందర్భంగా సంకీర్త్ మద్దుల ఆర్థిక సహాయంతో రెండు పెద్ద స్టీల్ హాట్ బాక్సులు, ఒక టేబుల్ టాప్ వెట్ గ్రైండర్‌ను ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. అలాగే ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుతూ దుద్దుపూడి బుజ్జి ఆర్థిక సహకారంతో 150 మందికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఘనంగా జరిగిన సంక్రాంతి వేడుకల్లో వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు టి. గౌరీ శాంతి, టి. రవికుమార్ ఆధ్వర్యంలో 200 మందికి భోజన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దుల సత్యనారాయణ, బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, పెరుమళ్ళ ఉమా, సత్యవరపు శేఖర్, దేవత ప్రసాద్, పోకల మల్లిబాబు, మద్దుల విజయలక్ష్మి, బూరుగుపల్లి కమల, ఉష మేడం, బొమ్మా శౌర్య, మద్దులసాయి సంజీత్ తదితరులు పాల్గొన్నారు.

# బయల్పడిన 1404 వ సంవత్సరం నాటి తామ్ర శాసనాలు



రాయల్ జర్నలిజం (బాపట్ల),జనవరి13 : 1404 వ సంవత్సరం నాటి తామ్ర శాసనాలు ఆనాడు సూర్యగ్రహణం సందర్భంగా పొన్నపల్లి అగ్రహారాన్ని పెదకోమటి వేమారెడ్డి బ్రాహ్మణులకు దానం చేస్తూ వీటిని వెలువరించారని పొన్నపల్లి విద్యాభాస్కర్ ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డా.పి సి సాయిబాబు జిల్లా కలెక్టర్ కు వివరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు1404 వ సంవత్సరం నాటి తామ్ర శాసనాలు. ఆనాడు సూర్యగ్రహణం సందర్భంగా పొన్నపల్లి అగ్రహారాన్ని పెదకోమటి వేమారెడ్డి బ్రాహ్మణులకు దానం చేసిన తామ్ర శాసనాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బాపట్ల ప్రాంతమంతా కూడా 15వ శతాబ్దంలో వెలనాడుగా కొండవీడు రెడ్డి రాజుల సంస్థానం కింద ఉండేది. కొండవీడు ప్రభువైన పెద కోమటి వేమారెడ్డి చెరుకుపల్లి మండలంలోని పొన్నపల్లి అగ్రహారాన్ని నాటి బ్రాహ్మణులకు, పండితులకు దానం చేశారు.ఈ సందర్భంగా తామ్ర శాసనాలను వెలువరించారు. చెరుకుపల్లి మండలం పొన్నపల్లి గ్రామంలో పొన్నపల్లి విద్యా భాస్కర్ పూర్వీకులు 15వ శతాబ్దం నాటి వీటిని భద్రపరిచారు. ఇవి తెలుగు,సంస్కృత భాషలలో లిఖించబడి ఉన్నాయి. వీటి రచయిత శ్రీ నాథుడు కావడం విశేషం. కార్యక్రమంలో, పొన్నపల్లి గ్రామస్తులు పి. వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొండయ్యకు చేనేతలు సత్కారం



రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 13: చీరాల చేనేత రకమైన కుప్పడం పట్టు చీరకు జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సందర్భంగా అందుకు విశేష కృషి చేసిన చీరాల ఎమ్మెల్యే ఎం ఎం. కొండయ్యను చేనేతలు సోమవారం రాత్రి మండలంలోని దేశాయిపేట పంచాయతీ రామనాగర్‌లో గల శ్రీ చౌడేశ్వరీ దేవస్థానం వద్ద ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సూచన మేరకు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య, అప్పటి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆధ్వర్యంలో కేంద్ర బృందం పర్యటన చీరాలలో ఏర్పాటు చేసి ప్రత్యేకంగా కుప్పడం పట్టు వస్త్రాలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన కృషి ఫలితంగా చీరాల చేనేత సాంప్రదాయాల కుప్పడం పట్టు చీరకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించడం జరిగింది. సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్‌లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల పట్టు వస్త్రాల వ్యాపారుల్లో ఆనందం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, శ్రీకాళహస్తి బోర్డు మెంబర్ కొమ్మనబోయిన రజిని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి, సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, దేశాయిపేట గ్రామ పార్టీ అధ్యక్షులు మాచర్ల సాంబశివరావు, వేటపాలెం మండల అధ్యక్షులు సీతారామాంజనేయులు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వెంగళ భరత్, పోతురాజు, బాలచంద్ర, లింగమూర్తి, శ్రీహరి, బుర్రా కవిత, శివ నాగమల్లేశ్వరి, కూటమి నాయకులు, చేనేత కార్మికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు




**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 13 :**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా రవాణా శాఖ అధికారి. టి. కె. పరంధామ రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె . పరంధామ రెడ్డి తెలిపారు.గత ఐదు రోజులుగా ఆర్ టి జి ఎస్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేర్ మానిటరింగ్ టీమ్స్ ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24ఐ7 హెల్ప్‌లైన్ నెంబర్ -- 92816 07001 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు.గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన 2 బస్సులపై కేసులు నమోదు చేసి రూ . 20 వేలు జరిమానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర నిబంధన ఉల్లంఘించిన 19 బస్సులపై కేసులు నమోదు చేసి రూ. 51 వేలు- జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీలు, పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి తెలిపారు. ఈ తనిఖీలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి రంగారావు, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**రాయల్ జర్నలిజం (నిజాంపట్నం), జనవరి 13:**

గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీడీపీవో ఎం.అనసూయ అంగన్వాడీలకు సూచించారు. మండలంలోని పల్లపట్ల ఐసీడీఎస్ కేంద్రంలో ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలతో మంగళవారం నిర్వహించిన ప్రాజెక్ట్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలకు అందించే పౌష్టికాహారంను, ఇతర వస్తువులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయటంతో పాటు స్టాక్ రిజిస్ట్రర్‌లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య స్థితిగతులు సైతం ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలన్నారు. కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్‌కు చిన్నారులు నిత్యం హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులకు సహనంతో ఆట పాటలతో కూడిన విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. బాల్య వివాహాలకు తావివ్వకుండా నిరంతరం తమ సెంటరు పరిధిలో నిఘా ఉంచాలని, ఎక్కడైన బాల్య వివాహనాలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అనాథలు, పాక్షిక అనాథలతో పాటు హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల పిల్లలు ఎవరైనా 18 సంవత్సరాలలోపు ఉండి చదువుకుంటే వారి దరఖాస్తులను మిషన్ వాత్సల్య పథకం కింద ఈ నెల 20వతేదిలోపు నమోదు చేయించాలన్నారు. సమావేశంలో సూపర్‌వైజర్‌లు స్వరూప, ధనలక్ష్మి, గౌరి, సుబ్బమ్మ,



వెంకట రత్నం, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

రాయల్ జర్నలిజం (బాపట్ల),జనవరి13 : జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రోజు ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదల జరిగుతూ ఉంటాయని ఆ సమయంలో గాయపడిన వారికి సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు రహ్-వీర్ లకు నగదు ప్రోత్సాహం, వారి రక్షణ కు సంబంధించిన పోస్టర్స్ ను కలెక్టర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రోజు ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదల జరిగుతూ ఉంటాయని ఆ సమయంలో గాయపడిన వారికి సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు వెంటనే మొదటి గంట సమయం చాలా విలువైనదని, ఆ గంట లోపు సమీపంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య



సహాయం అందేలా చేసినట్లయితే ప్రమాద బాధితులను ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చన్నారు. ఎక్కువగా టు వీలర్స్ నడిపేవారు యాక్సిడెంట్స్ కు గురవుతున్నారని, టు వీలర్ నడిపేవారంతా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయపడేవారికి రహ్-వీర్ సన్మాన పత్రం తో పాటుగా రూ.25 వేలు నగదు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రమాద బాధితు లకు సహాయపడే వారిని, వారి పేరు, వివరాలు చెప్పమని పోలీసు వారు గానీ హాస్పిటల్ వారు గాని ఒత్తిడి చెయ్యడానికి లేదని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రమాద బాధితులకు సహాయం అందించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల మునిసిపల్ కమిషనర్ రఘునాధ రెడ్డి, ఆర్. టి.సి ఆర్,ఎం. సి. హెచ్ విమల, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ డి.బి.వి. రంగారావు, ఎన్. ప్రసన్న కుమారి, బి. కిషోర్ బాబు, మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్, కలెక్టరేట్ ఎ. ఓ మల్లికార్జున రావు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు .

# పండుగ పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేదిలేదు

## రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు

**రాయల్ జర్నలిజం (రేపల్లె), జనవరి 13:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేదిలేదని, చట్టపరమైన చర్యలు ఎదుర్కొనక తప్పదని రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు హెచ్చరించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో కోడి పందాలు నిర్వహించినా, పాల్గొన్న సహించేదిలేదన్నారు. పేకాట, గుండాట వంటి జూద క్రీడలు సైతం నిషేధమని చెప్పారు. ఇటువంటి జూదాలకు పాల్పడితే కఠిన శిక్షలకు గురికాకతప్పదన్నారు. జూదక్రీడలు ఆడేవారిపై ప్రతి ఒక్కరూ నిఘా ఉంచాలని, ఎవరైనా వీటికి పాల్పడితే తమ కార్యాలయంలోగాని, సమీపంలోని పోలీసు స్టేషన్‌లోగాని సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచటం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో మాత్రమే పండుగను జరుపుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలకు లోబడి మాత్రమే వాహన చోదకులు తమ వాహనాలు నడపాలన్నారు. పండుగ సందర్భంగా పట్టణంలో వాహన చోదకుల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్‌లు ధరించటం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించటం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపరాదని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్ళితే పోలీసు స్టేషన్‌లో



సమాచారం అందించాలని, తద్వారా పోలీసులు ఆయా గృహాల వద్ద గస్తీని ఏర్పాటు చేసి, ఎలాంటి దొంగతనాలు జరగకుండా నివారించవచ్చని సూచించారు.

# ఖమ్మం జిల్లా సత్తుపల్లి కేంద్రంగా కుబేర సినిమా తరహాలో సైబర్ క్రైమ్ స్కామ్.. ఏకంగా రూ.547 కోట్లు..

హైదరాబాద్:ఖమ్మం జిల్లా సత్తుపల్లి కేంద్రంగా సాగుతున్న రూ. 547 కోట్ల భారీ సైబర్ క్రైమ్ స్కామ్‌ను పోలీసులు ఛేదించారు. నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశచూపి, వారి పేరుతో బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించి ఈ భారీ మోసానికి పాల్పడ్డారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, ట్రేడింగ్ పేరుతో అమాయకుల నుంచి వసూలు చేసిన వందల కోట్ల రూపాయలను ఈ ఖాతాల ద్వారా విదేశాలకు మళ్లించారు. ఈ ముఠాకు హైదరాబాద్‌తో పాటు కాంబోడియాలో కూడా కాల్ సెంటర్లు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. అంతర్జాతీయ మూలాలున్న ఈ కుంభకోణంలో మరిన్ని నిజాలు రాబట్టేందుకు పోలీసులు లోతుగా విచారిస్తున్నారు.ఖమ్మం జిల్లా సత్తుపల్లి కేంద్రంగా వెలుగులోకి వచ్చిన భారీ సైబర్ క్రైమ్ స్కామ్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. అమాయకుల బ్యాంకు ఖాతాలను అడ్డం పెట్టుకుని సుమారు 547 కోట్ల రూపాయల మేర అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. సినిమా ఫక్కీలో సాగుతున్న ఈ మోసానికి అంతర్జాతీయ మూలాలు ఉండటం గమనార్హం.నిందితులు ప్రధానంగా నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకున్నారు. వారికి పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో ఆశ చూపి, తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని నమ్మించారు. ఈ క్రమంలో వారితో కొత్త బ్యాంకు ఖాతాలను ప్రారంభించి, ఆ ఖాతాలకు సంబంధించిన పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆపై వాటి ద్వారా విదేశీ నిధులను మళ్లించారు. ఈ ముఠా హైదరాబాద్‌తో పాటు కాంబోడియాలో కూడా రహస్య కాల్ సెంటర్లను నిర్వహిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఆన్‌లైన్ గేమింగ్, క్రికెట్ బెట్టింగ్ మరియు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో ప్రజలను ఊరించి.. వారి నుంచి వసూలు చేసిన సొమ్మును ఈ ఖాతాల ద్వారా తరలించారు.సత్తుపల్లిలో జరిగిన ఈ కుబేర సినిమా తరహా స్కామ్ వెనుక ఒక పకడ్బందీ వ్యవస్థ పనిచేస్తోంది. వందల కోట్ల రూపాయల నల్లధనాన్ని వైట్ మనీగా మార్చేందుకు ఈ ఖాతాలను ఒక చానల్‌లా ఉపయోగించారు. ప్రతి రోజు కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగినా ఖాతాదారులకు తెలియకుండా జాగ్రత్త పడ్డారు. పోలీసులు తీగ లాగితే డొంక కదిలినట్లుగా.. కొందరు యువకులు కమీషన్ ఆశకు లోబడి తమ ఖాతాలను సైబర్ నేరగాళ్లకు అప్పగించినట్లు గుర్తించారు. ఇప్పుడు ఆయా ఖాతాదారులు కూడా చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ స్కామ్ వెనుక కాంబోడియా నుంచి ఆపరేట్ చేస్తున్న చైనీస్ నేరగాళ్ల హస్తం ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సైబర్ పోలీసులు ఇప్పటికే నిందితుల బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసి.. ప్రధాన సూత్రధారుల కోసం



గాలిస్తున్నారు. ఈ తరహా ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... గుర్తు తెలియని వ్యక్తులకు తమ బ్యాంకు వివరాలు , ఓటీపీలను చెప్పకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణలోని 33 జిల్లాల్లో ఆ జిల్లా రద్దు..? ఎంపీ కీలక వ్యాఖ్యలు..





హైదరాబాద్: తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం రాజకీయంగా వేడెక్కుతోంది. గతంలో జరిగిన అశాస్త్రీయ విభజన వల్ల పరిపాలనా సమస్యలు తలెత్తుతున్నాయని, అందుకే రిటైర్డ్ అధికారుల కమిటీతో జిల్లాల సరిహద్దులను సవరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో జనగామ జిల్లా రద్దు కాబోతోందని వస్తున్న వార్తలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. జనగామ జిల్లాను కాపాడుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి పొంగులేటి అసెంబ్లీలో ప్రస్తావించినప్పటి నుంచే ఈ చర్చ ఊపందుకుంది. కేవలం రాజకీయాల కోసం కాకుండా, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా పరిపాలనా సౌలభ్యం కోసం మార్పులు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం మళ్లీ తెరపైకి రావడంతో రాజకీయంగా పెను దుమారం రేగుతోంది. ముఖ్యంగా జనగామ జిల్లా మనుగడపై వస్తున్న వార్తలు స్థానికంగా ఆందోళన కలిగిస్తున్నాయి. పరిపాలనా సౌలభ్యం కోసం శాస్త్రీయ పద్ధతిలో జిల్లాల సరిహద్దులను సవరించాలని ప్రభుత్వం భావిస్తుండటమే ఈ చర్చకు ప్రధాన కారణం. రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అవసరమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించినప్పటి నుంచి ఈ అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిలో భాగంగానే.. జనగామ జిల్లాను రద్దు చేస్తున్నారంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ, జనగామ జిల్లా విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దని కోరారు. రాజకీయ లబ్ధి కోసమే కొందరు అపోహలు సృష్టిస్తున్నారని.. జిల్లాను కాపాడుకుంటామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల విభజనలో అనేక లోపాలు ఉన్నాయని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. గతంలో కేవలం నాలుగు లేదా ఐదు మండలాలతో కొన్ని జిల్లాలను ఏర్పాటు చేశారు. దీనివల్ల పరిపాలన పరంగా అధికారుల కొరత, జోనల్ వ్యవస్థలో సమస్యలు, స్థానికులకు దూరభారం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ అంశాన్ని నొక్కి చెప్పారు.జిల్లాల సరిహద్దుల సవరణపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం త్వరలో రిటైర్డ్ అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని నియమించనుంది. ఈ కమిటీ ప్రజల అభ్యంతరాలను, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సమగ్ర నివేదిక సమర్పిస్తుంది. జనగామ జిల్లాను రద్దు చేస్తారని వస్తున్న వార్తల్లో నిజం లేదని, అయితే మండలాల సర్దుబాటు జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.హన్మకొండ లేదా యాదాద్రి జిల్లాల సరిహద్దుల్లో ఉన్న మండలాల విషయంలో ప్రజల విజ్ఞప్తులను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పరిపాలన ప్రజలకు దగ్గరగా ఉండాలి తప్ప.. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం జిల్లాలు ఉండకూడదని ప్రభుత్వం యోచిస్తోంది. పార్లమెంట్ నియోజకవర్గాల ప్రాతిపదికన లేదా అసెంబ్లీ నియోజకవర్గాలను విభజించకుండా జిల్లాల పునర్నిర్మాణం జరగాలని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తానికి.. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు లేదా పాత జిల్లాల విలీనంపై ప్రభుత్వం అధికారిక కమిటీ వేసిన తర్వాతే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# మున్సిపల్ పోరుకు ముహూర్తం ఖరారు.. బీసీ రిజర్వేషన్లు ఫిక్స్.. ప్రభుత్వానికి డెడికేటెడ్ కమిషన్ నివేదిక..!

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయి నివేదిక ప్రభుత్వానికి అందింది. మొత్తం 50 శాతం రిజర్వేషన్ల పరిమితిలో బీసీలకు 34 శాతానికి పైగా స్థానాలు కేటాయించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. తుది ఓటర్ల జాబితా కూడా ప్రచురితమైంది. దీంతో ఎన్నికల షెడ్యూల్ త్వరలో వెలువడే అవకాశం ఉంది.తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడానికి సర్వం సిద్ధమైంది. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అత్యంత కీలకమైన బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చింది. బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ తన సమగ్ర నివేదికను సోమవారం ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు, ఆరు కార్పొరేషన్లలో వార్డుల వారీగా అలాగే ఛైర్‌పర్సన్, మేయర్ స్థానాల వారీగా బీసీలకు దక్కే వాటాను కమిషన్ స్పష్టం చేసింది.గత కొంతకాలంగా బీసీ రిజర్వేషన్ల పెంపుపై జరుగుతున్న చర్చలకు ఈ నివేదికతో స్పష్టత రానుంది. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే నిబంధనను పాటిస్తూనే బీసీలకు గరిష్ట ప్రయోజనం చేకూరేలా కమిషన్ కసరత్తు చేసింది. సాధారణంగా గ్రామాలతో పోలిస్తే పట్టణ

ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ జనాభా తక్కువగా ఉంటుంది. ఈ గణాంకాలను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, ఎస్సీ, ఎస్టీలకు కలిపి సుమారు 15 శాతానికి పైగా రిజర్వేషన్లు కేటాయించింది. మొత్తం 50 శాతంలో వీటిని మినహాయించగా.. మిగిలిన 34 శాతానికి పైగా స్థానాలను బీసీలకు కేటాయించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. దీనివల్ల పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది.రిజర్వేషన్ల నివేదికతో పాటు, రాష్ట్ర ఎన్నికల సంఘం పట్టణ ప్రాంతాల తుది ఓటర్ల జాబితాను కూడా సోమవారం అధికారికంగా ప్రచురించింది. ఈ గణాంకాల ప్రకారం ఎన్నికలు జరగనున్న 123 పట్టణ స్థానిక సంస్థల్లో మొత్తం 52,42,993 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 25,62,358 కాగా.. మహిళా ఓటర్లు 26,80,005, ఇతరులు 630 మంది ఉన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా వార్డుల విభజన, ఓటర్ల జాబితా అందుబాటులోకి రావడంతో రాజకీయ పార్టీలు ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి.బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందిన నేపథ్యంలో.. పురపాలక శాఖ ఒకటి లేదా రెండు రోజుల్లో మున్సిపాలిటీల వారీగా రిజర్వేషన్ల తుది గెజిట్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే పురపాలక శాఖ తన నివేదికను రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేస్తుంది. ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల ఖరారు అనే రెండు ప్రధాన అడ్డంకులు తొలగిపోవడంతో ఎన్నికల సంఘం ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఫిబ్రవరి లేదా మార్చి నెలల్లో ఈ ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# రాష్ట్రంలో అత్యంత పేదల గుర్తింపు.. విద్య, వైద్యం, ఉపాధి కల్పన, లబ్ధిదారుల ఎంపిక ఇలా..!



హైదరాబాద్: పేదల కష్టాలు తీర్చేందుకు తెలంగాణ సర్కార్ కేరళ తరహాలో సరికొత్త ప్రణాళిక సిద్ధం చేస్తోంది. మహిళా సంఘాల సాయంతో నిరుపేదలను గుర్తించి, వారికి ఇళ్లు, వైద్యం, ఉపాధి కల్పించనుంది. గిరిజన సమస్యల పరిష్కారంతో పాటు మేడారం జాతరను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఈ చర్యలు దోహదపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణలో అత్యంత పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఒక బృహత్తర ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కేరళ మోడల్ తరహాలో 'అత్యంత నిరుపేదల నిర్మూలన' లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంటోంది. ఈ నేపథ్యంలో సోమవారం సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఉన్నతాధికారులతో కీలక సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారిని సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అవసరమైన విధివిధానాలపై ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా కేరళ రాష్ట్రం అనుసరించిన 64,006 నిరుపేద కుటుంబాల గుర్తింపు ప్రక్రియను ప్రాతిపదికగా తీసుకుని తెలంగాణలోనూ సర్వే నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.అత్యంత పేదలను గుర్తించే బాధ్యతను ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ) అప్పగించనుంది. గ్రామ స్థాయిలో వాస్తవ పరిస్థితులపై అవగాహన ఉన్న మహిళా సంఘాల ద్వారా ఇంటింటా సర్వే నిర్వహించి, లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని మంత్రి ఆదేశించారు. కేవలం గణాంకాలకు పరిమితం కాకుండా, కుటుంబాల ఆదాయ వనరులు, నివాస గృహ స్థితిగతులు, ఆరోగ్యం, పోషణ, ఉపాధి అవకాశాలు, విద్య వంటి అంశాలను ప్రధాన ప్రాతిపదికగా తీసుకుంటారు. గ్రామ సభల ద్వారా గ్రామస్తులందరి సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయడం ద్వారా రాజకీయ జోక్యానికి తావులేకుండా ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఎంపికైన కుటుంబాలకు ప్రత్యేక గుర్తింపు కార్డులతో పాటు గూడు లేని వారికి ఇళ్లు, అనారోగ్యంతో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించేలా మైక్రో ప్లాన్స్‌ను రూపొందిస్తున్నారు.పేదరిక నిర్మూలనతో పాటు క్షేత్రస్థాయిలోని గిరిజన ప్రాంతాల సమస్యల పరిష్కారంపై మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. సోమవారం డీజీపీ శివధర్‌రెడ్డితో భేటీ అయిన ఆమె.. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని ట్రైబల్ పోలీసు బెటాలియన్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొత్త నియామకాలు, పదోన్నతులు, స్థానికత, బదిలీల విషయంలో గిరిజన యువతకు జరుగుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని డీజీపీని కోరారు. ఇక రాష్ట్ర సంస్కృతికి ప్రతిబింబమైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ జాతరకు సుమారు రూ.150 కోట్లు మంజూరు చేయడం గిరిజన సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు బలగాలను మోహరించాలని డీజీపీకి సూచించారు.

# లీకైన ప్రశ్నపత్రాలతో పరీక్షలు రాసిన ఏఈవోలు.. 30 మందిని సస్పెండ్ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్: పీజేటీఎస్‌ఏయూ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం కలకలం రేపింది. ఇన్‌సర్వీస్ కోటాలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతూ అక్రమాలకు పాల్పడిన 30 మంది ఏఈవోలపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. వాట్సప్, ఏఐ పెన్నుల వాడకంతో పాటు, ఈ కుట్ర వెనుక ఎవరున్నారో తెలుసుకునేందుకు సీఐడీ విచారణకు ఆదేశించారు. ప్రభుత్వ అవకాశాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు వెలువడ్డాయి.ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల్లో వెలుగుచూసిన 'ప్రశ్నపత్రాల లీకేజీ' వ్యవహారంలో సర్కార్ కఠిన చర్యలు తీసుకుంది. వర్సిటీలో ఇన్‌సర్వీస్ కోటా కింద బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతూ.. అక్రమ మార్గాల్లో పరీక్షలు రాసిన 30 మంది వ్యవసాయ విస్తరణాధికారులపై ప్రభుత్వం సోమవారం సస్పెన్షన్ వేటు వేసింది. రాష్ట్ర చరిత్రలో ఒకేసారి ఇంతమంది ప్రభుత్వ ఉద్యోగులు సస్పెండ్ కావడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.గత నవంబరులో జరిగిన మూడో సంవత్సరం సెమిస్టర్ పరీక్షల సందర్భంగా ఈ అక్రమాలు చోటుచేసుకున్నాయి. వరంగల్ వ్యవసాయ కళాశాల కేంద్రంగా ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు గుర్తించారు. నిందితులు



కేవలం పేపర్‌ను లీక్ చేయడమే కాకుండా.. అధునాతన సాంకేతికతను వినియోగించినట్లు తేలింది. వాట్సప్ గ్రూపుల ద్వారా ప్రశ్నపత్రాలను పంచుకోవడమే కాకుండా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెన్నులను ఉపయోగించి సమాధానాలు రాసినట్లు వర్సిటీ అంతర్గత విచారణలో వెల్లడైంది. ఈ తీవ్రమైన ఉల్లంఘనను పరిగణనలోకి తీసుకున్న విశ్వవిద్యాలయ అధికారులు ఇప్పటికే సదరు ఏఈవోల ప్రవేశాలను రద్దు చేశారు.విశ్వవిద్యాలయ నివేదిక మేరకు వ్యవసాయ శాఖ ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాలలో 8 మంది ఏఈవోలు, వరంగల్‌లో ఐదుగురు, పాలెంలో ఐదుగురు, రాజేంద్రనగర్‌లో నలుగురు, సిరిసిల్లలో ముగ్గురు, అశ్వారావుపేటలో ముగ్గురు, ఆదిలాబాద్‌లో ఇద్దరు చొప్పున మ్మొత్తం 30 మందిపై సస్పెన్షన్ వేటు వేసింది. ఇన్‌సర్వీస్ కోటాలో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడటాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది.ఈ లీకేజీ వ్యవహారంలో మూలాలు వెలికి తీసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. వర్సిటీ రిజిస్ట్రార్ విద్యాసాగర్ సోమవారం డీజీపీ శివధర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ కేసుకు సంబంధించి లోతైన దర్యాప్తు కోసం సీఐడీ విచారణకు డీజీపీ ఆదేశించారు. ఒకట్రెండు రోజుల్లోనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వర్సిటీకి పంపిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కుట్ర వెనుక ఎవరెవరు ఉన్నారు ? వాట్సప్ గ్రూపుల నిర్వహణ ఎలా సాగింది ? ఇతర విద్యార్థుల పాత్ర ఏమైనా ఉందా ? అనే కోణంలో దర్యాప్తు సాగనుంది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# పోలీస్ అధికారి మెడను కోసేసిన చైనా మాంజా

హైదరాబాద్: హైదరాబాద్‌లో నిషేధిత చైనా మాంజా మరోసారి ప్రాణాపాయాన్ని సృష్టించింది. సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలు ఎగరేసేందుకు వాడే ఈ ప్రమాదకరమైన దారం.. విధి నిర్వహణకు వెళ్తున్న ఒక పోలీస్ అధికారి ప్రాణాల మీదికి తెచ్చింది. నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు.. చైనా మాంజా కారణంగా గొంతు కోసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు.హైదరాబాద్ నగరంలో నిషేధిత చైనా మాంజా మరోసారి ప్రాణాపాయాన్ని సృష్టించింది. సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలు ఎగరేసేందుకు వాడే ఈ ప్రమాదకరమైన దారం.. విధి నిర్వహణకు వెళ్తున్న ఒక పోలీస్ అధికారి ప్రాణాల మీదికి తెచ్చింది. నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు.. చైనా మాంజా కారణంగా గొంతు కోసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే.. నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్‌ఐ నాగరాజు ప్రస్తుతం నాంపల్లిలో జరుగుతున్న నుమాయిష్ బందోబస్తు విధుల్లో ఉన్నారు. మంగళవారం సాయంత్రం సుమారు 4.20 గంటల సమయంలో ఆయన ఉప్పల్‌లోని తన నివాసం నుండి విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సౌత్ స్వరూప్ నగర్ వద్దకు చేరుకోగానే.. గాలిలో వేలాడుతున్న చైనా మాంజా ఆయన గొంతుకు అకస్మాత్తుగా చుట్టుకుంది.వాహనం వేగంగా ఉండటంతో మాంజా గొంతులోకి బలంగా చొచ్చుకెళ్లింది. దీంతో ఆయన గొంతుకు తీవ్ర గాయమై రక్తస్రావం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు, తోటి పోలీసులు ఆయనను ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అదృష్టవశాత్తూ ప్రాణాపాయం తప్పిందని.. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉందని డాక్టర్లు వెల్లడించారు.పర్యావరణానికి, పక్షులకు, మానవ ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న చైనా మాంజాపై ప్రభుత్వం కఠిన నిషేధం విధించింది. చైనా మాంజా విక్రయిస్తే కేసులు బుక్ చేసి జైలుకు పంపుతామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ సహా ఇతర పోలీసు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. చైనా మంజా అమ్మే వ్యాపారుల కోసం ప్రత్యేకంగా పోలీసు టీంలు ఏర్పాటు చేశామని.. వారి వివరాలు తెలపాలని ప్రజల్ని సైతం కోరారు. అయినప్పటికీ కొందరు వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా వీటిని విక్రయిస్తున్నారు. పండుగ సీజన్‌లో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టాలని, మాంజా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు. వాహనదారులు



ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు మెడకు స్కార్ఫ్ లేదా రక్షణ కవచాలను ధరించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# ట్రాఫిక్ చలాన్ల విషయంలో అలా చేయొద్దు..

**సీఎం ప్రతిపాదనపై బీజేపీ ఫైర్!**



హైదరాబాద్: ట్రాఫిక్ చలాన్లపై ఇకపై డిస్కౌంట్లు ఉండవని.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే నేరుగా బ్యాంకు ఖాతా నుంచే జరిమానా కట్ అయ్యేలా టెక్నాలజీ ఉపయోగించాలని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రతిపాదనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు చెప్పారు. బ్యాంకు ఖాతాల అనుసంధానం వల్ల ప్రజల ఆర్థిక గోప్యతకు భంగం కలుగుతుందన్నారు.ట్రాఫిక్ చలాన్లు, వాటిపై ఇచ్చే డిస్కౌంట్లపై సోమవారం (జనవరి 12) సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారికి చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి ఓ కీలక ప్రతిపాదన చేశారు. ఇకపై ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి డిస్కౌంట్లు ఉండవన్న సీఎం.. వాహనం రిజిస్ట్రేషన్ సమయంలోనే యజమాని బ్యాంకు ఖాతాను అనుసంధానం చేయాలని సూచించారు. ఆ తర్వాత వాహనదారులు ఏదైనా నిబంధన ఉల్లంఘిస్తే.. జరిమానా మొత్తం నేరుగా బ్యాంకు ఖాతా నుంచి కట్ అయ్యేలా టెక్నాలజీ తీసుకురావాలని ప్రతిపాదించారు. అయితే దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు దీన్ని సమర్థిస్తుంటే.. మరికొందరు వ్యతిరేకిస్తూ ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా దీనిపై బీజేపీ స్పందించింది. సీఎం రేవంత్ ప్రతిపాదనను తప్పుపట్టింది.ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘించే వారి బ్యాంకు ఖాతాల నుంచి.. నేరుగా జరిమానా కట్ అయ్యాలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదన రాజకీయాల్లో కూడా దుమారం రేపుతోంది. దీనిపై స్పందించిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ట్రాఫిక్ చలాన్లపై సీఎం నిర్ణయాన్ని తప్పుపట్టారు. ట్రాఫిక్ నిబంధనలను సక్రమంగా అమలు చేయడానికి తాము వ్యతిరేకం కాదని చెప్పారు. అయితే వాహనదారుల నుంచి జరిమానా వసూలు కోసం.. వారి బ్యాంకు అకౌంట్లను ఆర్టీఏ వ్యవస్థతో అనుసంధానించడం సరైంది కాదన్నారు. దీన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన విధానం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు రాంచందర్ రావు. ఇలా చేయడం వల్ల సామాన్యుల బ్యాంకు ఖాతాల వివరాలు, వారి ఆర్థిక గోప్యత ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సంచార్ సాథీ'యాప్ వల్ల ప్రజల ప్రైవసీకి ముప్పు ఉందని అప్పట్లో కాంగ్రెస్ ఆరోపణలు చేసిందని.. మళ్లీ ఇప్పుడు అదే వారు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ఆ పార్టీ.. ప్రజల బ్యాంకు ఖాతాల్లోకే చొరబడి డబ్బులు కట్ చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోందన్నారు. వారిది ద్వంద్వ వైఖరిని అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వింతగా ఉందని రాంచందర్ రావు ఎద్దేవా చేశారు. ఈ ప్రతిపాదనతో కాంగ్రెస్ హిపోక్రసీ బయటపడిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.కాగా, సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన ట్రాఫిక్ చలాన్ ఆటో డెబిట్ వ్యవస్థ అమలులోకి వస్తే.. తప్పుడు చలాన్లు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సీసీటీవీ వ్యవస్థలు తప్పుగా నంబర్ ప్లేట్లను గుర్తించడం, తప్పుడు ఉల్లంఘనలు రికార్డ్ చేసే ప్రమాదం ఉందని అంటున్నారు. ఇలాంటి తరుణంలో ఆటో డెబిట్ వ్యవస్థ వస్తే జరిమానా కట్ అయిపోతుంది. దీంతో అలాంటి తప్పుడు చలాన్లను కోర్టులో సవాల్ చేసే హక్కును వాహన యజమానులు కోల్పోతారని నిపుణులు అంటున్నారు. అంతేకాకుండా ప్రజల సున్నితమైన ఆధార్, పాన్ కార్డు వంటి డేటా లీక్ అయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఇక సైబర్ మోసాలు కూడా జరిగే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. మరి ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఎంత వరకు ముందుకు తీసుకెళ్తుందో వేచి చూడాలి.

# 400 ఏళ్లుగా ఆ ఊరిలో కోడి కూయదు.. మద్యం మాటే లేదు, ఆఖరికి గుడ్డు కూడా.. వెనుక పెద్ద కథే!


అమరావతి : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్చువల్ రియాలిటీ అంటూ ప్రపంచం సాంకేతికంగా దూసుకుపోతోంది. అయినప్పటికీ మనదేశంలో వందల ఏళ్ల నుంచి ఆచారాలు, కట్టుబాట్లను కఠినంగా పాటించే గ్రామాలు ఎన్నో ఉన్నాయి. అలాంటి ఊరే ఒకటి అనంతపురం జిల్లాలో ఉంది. ఈ గ్రామంలో కోడి మాంసం తినరు. మద్యం ముట్టరు. కనీసం కోడి గుడ్డు కూడా నిషేధం, కోళ్ల పెంపకానికి కూడా దూరంగా ఉంటారు. రాయదుర్గానికి సమీపంలో ఉండే ఈ అడిగుప్ప గ్రామం విశేషాలు ఇప్పుడు తెలుసుకుందాం.నేటి ఆధునిక ప్రపంచంలోనూ మనదేశంలోని కొన్ని ప్రాంతాల్లో కట్టుబాట్లు, సంప్రదాయాలు చట్టాల కంటే బలంగా పనిచేస్తాయి. అలాంటిదే అనంతపురం జిల్లాలో ఓ ఊరు ఉంది. సుమారుగా నాలుగు వందల సంవత్సరాలుగా ఆ ఊరిజనం ఓ ఆచారాన్ని తూ.చా. తప్పకుండా పాటిస్తున్నారు. అనంతపురం జిల్లాలోని రాయదుర్గం పట్టణానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంది ' అడిగుప్ప ' గ్రామం. 400 సంవత్సరాలుగా ఈ ఊరిలో కోళ్లను పెంచరు. మాంసం, కోడిగుడ్లు తినరు, మద్యం ఊసే ఎత్తరు. అయితే ఈ కట్టుబాటు వెనుక ఓ పెద్ద కథే ఉంది. ఈ విచిత్రమైన ఆచారం వెనుక ఒక వీరగాథ ప్రచారంలో ఉంది. సుమారు నాలుగు శతాబ్దాల కిందట ఈ గ్రామాన్ని ఒక




పాలెగాడు (రాజు) పాలించేవాడు.ఇతనికి రాయదుర్గంలోని ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉండేదట. ప్రియురాలిని కలిసేందుకు ఆయన ప్రతిరోజూ రాయదుర్గం వెళ్తుండేవారు. అయితే ఈ విషయం కర్ణాటకలోని చిత్రదుర్గ రాజు అయిన చిన్నయ్యకు తెలిసింది. చిన్నయ్య అడిగుప్ప కొండల్లో ఉన్న నిధిని దక్కించుకోవాలని పథకం వేశాడు. అందులో భాగంగా ఓ రోజు శత్రు సైనికులకు మద్యం, మాంసం ఎరవేసి మత్తులో ముంచాడట. వారు మత్తులో ఉన్న సమయంలో నిధిని కాజేసేందుకు ప్రయత్నించారట. అయితే, అడిగుప్ప రాజుల దేవరస్వామి (కులదైవం) రాజు కలలోకి వచ్చి శత్రువుల కుట్రను అతనికి తెలియజేశారట.దీంతో అప్రమత్తమైన అడిగుప్ప రాజు వెంటనే అడిగుప్పకు చేరుకుని చిన్నయ్య సైన్యాన్ని అంతం చేసి నిధిని కాపాడారని ఇక్కడి జనం చెప్తుంటారు. ఆ విజయం తర్వాత, అడిగుప్ప రాజు మద్యం, మాంసం వలనే ఇంత వరకూ వచ్చిందనే భావనతో.. ఇకపై తమ గ్రామంలో ఎవరూ మద్యం, మాంసం ముట్టబోమని ఊరిజనంతో ప్రమాణం చేయించారట. ఇక అప్పటి నుంచి ఈ కట్టుబాటు కొనసాగుతోందని స్థానికులు చెప్తున్నారు.మరోవైపు ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు గుడ్డు అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఊరిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పెట్టే మధ్యాహ్న భోజన పథకంలో కూడా కోడిగుడ్లు వడ్డించరు. ఎవరైనా ఈ కట్టుబాటును మీరితే అనారోగ్యం పాలుకావడమో, లేదా ఆస్తి నష్టం కలగడమో జరుగుతుందని స్థానికులు బలంగా నమ్ముతారు.మరోవైపు అడిగుప్ప గ్రామంలో ఎక్కువ మంది పేర్ల చివరన రాజు అని ఉంటుంది. అలాగే అడిగుప్ప రాజును కీర్తిస్తూ ప్రతి ఏటా ఫిబ్రవరిలో జాతర నిర్వహిస్తారు.

# చంద్రబాబు సీరియస్.. నెలాఖరులోపు ఖర్చు పెట్టాల్సిందే.. లేకపోతే..


అమరావతి : కేంద్ర ప్రాయోజిక పథకాల నిధుల వినియోగం విషయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులపై సీరియస్ అయ్యారు. సోమవారం సచివాలయం వేదికగా మంత్రులు, ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం నిధులను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోకపోవటంపై కార్యదర్శులపై చంద్రబాబు మండిపడినట్లు సమాచారం. ఈ నెలాఖరులోపు నిధులను ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. లేకపోతే తామే వెంటపడతామని హెచ్చరించారు.ప్రభుత్వ శాఖల కార్యదర్శులపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా అందే నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీరియస్ అయ్యారు. జనవరి నెలాఖరులోపు అన్ని నిధులను పూర్తిగా ఉపయోగించుకోవాలని సూచించారు. మంత్రులు, ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, హెచ్ఓడీలతో చంద్రబాబు నాయుడు సచివాలయం వేదికగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా కేంద్ర పథకాల నుంచి వచ్చే నిధులను సరిగా ఉపయోగించకపోవటంపై సీరియస్ అయినట్లు తెలిసింది. జనవరి 15లోపు వాడుకోవాలని గడువు ఇచ్చినా కూడా ఎందుకు ఖర్చు చేయలేదని చంద్రబాబు మండిపడ్డారు.సమీక్ష సందర్భంగా సామాజిక, గిరిజన సంక్షేమ శాఖలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలలో నిధులు ఎక్కువగా మిగిలాయని చంద్రబాబు కోప్పడినట్లు తెలిసింది.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో 320 కోట్ల రూపాయలకు గానూ.. 120 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారని.. మిగతా నిధులను ఈ నెల చివరిలోపు ఖర్చుచేయాలని స్పష్టం చేశారు. లేకపోతే వెంటపడతామంటూ కార్యదర్శులను చంద్రబాబు హెచ్చరించారు. మరోవైపు అసెంబ్లీ సమావేశాలపైనా చంద్రబాబు ఈ సమావేశంలో క్లారిటీ ఇచ్చారు. ఫిబ్రవరి తొలి, రెండు వారాలలో అసెంబ్లీ సమావేశాలు పెట్టి.. మార్చి 15 నాటికి పూర్తిచేయాలని భావిస్తున్నట్లు సమాచారం.ఇక సమీక్షా సమావేశం సందర్భంగా ఫైనాన్స్ శాఖను చంద్రబాబు అభినందించారు. మిగతా శాఖలతో పోలిస్తే.. ఫైనాన్స్ శాఖ బాగా పనిచేస్తోందని అన్నారు. జనవరి నెలాఖరులోపు కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని.. మార్చి నాటికి కార్యదర్శులు అందరూ ఢిల్లీకి వెళ్లి డబ్బులు తీసుకురావాలని చంద్రబాబు ఆదేశించారు. లేకపోతే తామే అధికారుల వెంటపడతామని చంద్రబాబు హెచ్చరించారు. మరోవైపు పూర్తిస్థాయిలో నిధులు



ఉపయోగించుకుని.. అదనపు నిధుల కోసం ప్రయత్నించాలని చంద్రబాబు అధికారులకు సూచించారు.మరోవైపు ఫిబ్రవరి నెలలో కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో ఈలోపు కేంద్ర ప్రభుత్వం నిధులను పూర్తిగా ఉపయోగించుకోవాలని.. కొత్త బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు కోరాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఢిల్లీ పర్యటనకు కూడా వెళ్లివచ్చారు.

# టీడీపీలో తీవ్ర విషాదం.. మాజీ మంత్రి కన్నుమూత.. కాలు జారి కిందపడి..

అమరావతి :టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ కన్నుమూశారు. 78 ఏళ్ల సూర్యనారాయణ శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సోమవారం తుదిశ్వాస విడిచారు. సూర్యనారాయణ శనివారం రోజున ఇంట్లో కాలుజారి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయమైంది. రక్తస్రావం ఎక్కువగా కావటంతో సూర్యనారాయణను ఆయన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.అయితే చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు. ఈ మేరకు వైద్యులు ధ్రువీకరించారు.మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ లీడర్ గుండ అప్పల సూర్యనారాయణ ఇక లేరు. శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుది శ్వాస విడిచారు.78 ఏళ్ల సూర్యనారాయణ శనివారం రోజు తన నివాసంలో బాత్‌రూమ్‌లో ప్రమాదవశాత్తూ కాలుజారి కిందపడ్డారు. దీంతో తలకు బలమైన గాయం కాగా.. రక్తస్రావం ఎక్కువగా జరిగింది. దీంతో కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే సోమవారం రోజున ఆయన కన్నుమూశారు. అప్పల సూర్యనారాయణ 1948వ సంవత్సరం జనవరి 16వ తేదీ శ్రీకాకుళంలో జన్మించారు. 1981లో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో గెలిచి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత టీడీపీలో చేరిన సూర్యనారాయణ శ్రీకాకుళం నుంచి వరుసగా నాలుగసార్లు ఎమ్మెల్యేగా విజయం



సాధించారు.1985 నుంచి 2004 వరకు వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొందిన సూర్యనారాయణ.. 1987లో ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా కూడా పనిచేశారు. సూర్యనారాయణ భార్య గుండ లక్ష్మీదేవి సైతం ఎమ్మెల్యేగా చేశారు.2014-19 మధ్య ఎమ్మెల్యేగా వ్యవహరించారు. టీడీపీ నుంచి శ్రీకాకుళం ఎమ్మెల్యేగా ఉన్నారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో గుండ కుటుంబానికి బలమైన పట్టు ఉంది. అలాగే ఈ ప్రాంతం అభివృద్ధికి గుండ అప్పల సత్యనారాయణ కృషి చేశారు. బీసీల అభ్యున్నతి కోసం కూడా పనిచేశారు. అలాంటి నేత హఠాన్మరణాన్ని టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. మరోవైపు గుండ అప్పల సూర్యనారాయణ మృతికి టీడీపీ అధిష్టానంతో పాటుగా పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేశారు.మరోవైపు మరో నాలుగురోజులు గడిస్తే అప్పల సూర్యనారాయణ పుట్టినరోజు వస్తుంది. ఇలాంటి సమయంలో ప్రమాదవశాత్తూ ఆయన బాత్రూమ్‌లో జారి పడటం, తలకు బలమైన గాయాలు కావటం.. చికిత్స చేసినప్పటికీ ప్రాణాలు దక్కకపోవటంతో సూర్యనారాయణ అభిమానులు, టీడీపీ శ్రేణులు శోకసంద్రంలో మునిగిపోయారు.

**చంద్రబాబు దిగ్భ్రాంతి..**

మరోవైపు సూర్యనారాయణ మృతిపై చంద్రబాబు స్పందించారు. సంతాపం వ్యక్తం చేశారు. "మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ గారి మృతి నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన వరుసగా నాలుగు సార్లు శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో పాటు రెండుసార్లు మంత్రిగా పని చేశారు. క్రమశిక్షణతో పార్టీ పట్ల అంకిత భావంతో ఆయన చేసిన సేవలు మరువలేనివి. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తున్నాను." అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# పండగ పూట భారీ అగ్నిప్రమాదం.. ఊరు ఊరంతా కాలి బూడిదైంది..

అమరావతి :సంక్రాంతి వేళ కాకినాడ జిల్లా సార్లంక గిరిజన గ్రామంలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. గ్రామస్తులంతా పండుగ ఏర్పాట్లలో ఉండగా.. అగ్ని ప్రమాదం సంభవించి.. వారిని రోడ్డున పడేసింది. ఈ ప్రమాదంలో గ్రామంలో 40 పూరిళ్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. సిలిండర్లు పేలడంతో నష్టం మరింత తీవ్రమైంది. కట్టుబట్టలతో రోడ్డున పడ్డ గ్రామస్తులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదం వల్ల లక్షల్లో ఆస్తి నష్టం జరిగింది. సంక్రాంతి పండుగ వేళ జరిగిన భారీ అగ్ని ప్రమాదం ఆ గ్రామాన్ని రోడ్డున పడేసింది. ప్రజలంతా పండుగ ఏర్పాట్లలో బిజీగా ఉన్న సమయంలో అనుకోని రీతిలో అంటుకున్న కార్చిచ్చు ఊరు ఊరంతటిని కాలి బూడిద చేసింది. పదుల సంఖ్యలో ఇళ్లను దగ్ధం చేసింది. దీంతో పండుగ పూట కట్టుబట్టలతో ఆ గ్రామ ప్రజలు రోడ్డున పడ్డారు. మంటల్లో కాలి బూడిదైన ఇళ్లను చూసుకుని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లాలోని ఓ గిరిజన గ్రామంలో



ఈ భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో రెండు, మూడు ఇళ్లు మినహా మిగతా పూరిళ్లన్నీ దగ్ధమయ్యాయి. లక్షల్లో ఆస్తి నష్టం సంభవించింది. బాధితులంతా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.కాకినాడ జిల్లాలోని రౌతులపూడి మండలంలో సార్లంక అనే గిరిజన గ్రామంలో ఈ భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మారుమూల ప్రాంతంలో ఉన్న సార్లంక గ్రామంలో అధికంగా పూరిళ్లే ఉన్నాయి. సంక్రాంతి పండుగ కావడంతో.. గ్రామంలోని చాలామంది గిరిజనులు బట్టలు, సరుకులు కొనుక్కోవడానికి రౌతులపూడి, తుని వంటి దిగువ ప్రాంతాలకు వెళ్లారు. దీంతో ప్రమాదం జరిగిన సమయంలో గ్రామంలో చాలా కొద్దిమంది మాత్రమే ఉన్నారు.సాయంత్రం 5 గంటల సమయంలో ఒక పూరి గుడిసెలో మంటలు మొదలయ్యాయి. అవి వేగంగా ఇతర గుడిసెలకు వ్యాపించాయి. గుడిసెల్లో ఉన్న సిలిండర్లు పేలడంతో ప్రమాదం మరింత తీవ్రమైంది. గ్రామంలో ఉన్న కొద్దిమంది ప్రాణభయంతో ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. గ్రామంలో దాదాపు అన్ని ఇళ్లు పూరిళ్లే కావడంతో, ఒకదాని తర్వాత ఒకటి అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో లక్షల్లో ఆస్తి నష్టం జరిగింది. గుడిసెల్లోని సిలిండర్లు పేలడంతో మంటల తీవ్రత పెరిగింది. ఈ ప్రమాదం వల్ల గ్రామంలోని ప్రజలంతా నిరాశ్రయులయ్యారు.అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సార్లంక గ్రామానికి చేరుకున్నారు. అయితే, అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపే చాలా నష్టం జరిగింది. 40 పూరిళ్లు పూర్తిగా కాలిపోయాయి. ఇళ్లలోని బట్టలు, సామాన్లు, వంట సరుకులు, ధాన్యం అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంతో గ్రామంలోని ప్రజలంతా నిరాశ్రయులయ్యారు. పండుగ పూట గ్రామస్తులంతా రోడ్డు పాలయ్యారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. అదృష్టం బాగుండి ప్రాణనష్టం జరగలేదు.. కానీ లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగింది. కుటుంబంతో కలిసి సంతోషంగా పండగ జరుపుకోవాలని భావించిన ప్రజలకు అగ్ని ప్రమాదం.. ఊహించని షాకిచ్చింది. ఈ ప్రమాదంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రూ. వందల కోట్లతో 4 కొత్త పర్యాటక ప్రాజెక్టులు.. వేలాది మందికి ఉపాధి..



అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి భారీగా పెట్టుబడులు ఆకర్షిస్తోంది. దీనిలో భాగంగా రూ. వందల కోట్లతో బాపట్ల జిల్లా సూర్యలంకలో మూడు రిసార్టులు, సత్యసాయి జిల్లా పెనుకొండలో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయబోయే ప్రాజెక్టులకు భూములు కేటాయించింది. ఇవి పూర్తయితే.. ఈ ప్రాంతాల్లో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. పెట్టుబడులు పెట్టే సంస్థలకు భూమి లీజుతో పాటు రాయితీలు కూడా అందిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తూ, ఈ రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఉపాధి కల్పించేందుకు కీలక చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించి తాజాగా ప్రభుత్వం ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు భూములను లీజుకు ఇవ్వడంతో పాటు అనేక రాయితీలు కల్పించనున్నట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో, బాపట్ల జిల్లా సూర్యలంకలో మూడు రిసార్టులు, శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో ఒక మెగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రం ఏర్పాటు చేసేందుకు భూములు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.దీనిలో భాగంగా బాపట్ల జిల్లా సూర్యలంక తీరంలో మూడు రిసార్టులను నిర్మించనున్నారు. 'ఆర్న కోస్టల్ రిసార్ట్స్' అనే సంస్థ రూ.187.58 కోట్లతో ఫైవ్‌స్టార్ కోస్టల్ రిసార్ట్‌ను ఏర్పాటు చేయనుంది. అలాగే పర్యాటక రంగంలో ఎంతో గుర్తింపు పొందిన 'ఐటీసీ' సంస్థ తన బ్రాండ్‌తో వెల్‌నెస్ సెంటర్, ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్‌ను నిర్మించనుంది. ఈ ఐటీసీ ప్రాజెక్టుల ద్వారా సుమారు 250 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నారు. వీటితో పాటు 'ఇంద్రనీర్ ఫుడ్ అండ్ బెవరేజెస్', 'శుభం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్' సంస్థలు కలిసి రూ.64.44 కోట్లతో 'రాయల్ ఆర్చిడ్స్' బ్రాండ్ పేరుతో త్రీస్టార్ 'సూర్య నమస్కార్' రిసార్ట్‌ను అభివృద్ధి చేయనున్నాయి.ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం 2.6 ఎకరాల భూమిని 66 సంవత్సరాల పాటు లీజుకు కేటాయించి, అవసరమైన ప్రోత్సాహకాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించింది. దీనివల్ల సుమారు వంద మందికి ఉపాధి దొరుకుతుందని భావిస్తున్నారు. మరోవైపు రూ.183.87 కోట్లతో 'సెవెన్ హాస్పిటాలిటీ గ్రూప్స్', 'యూనిఫై సొల్యూషన్స్ కన్సార్షియం' సంస్థలు కలిసి అంతర్జాతీయ స్థాయి 'హిల్టన్స్' బ్రాండ్ పేరు మీద కన్వెన్షన్ సెంటర్, ఫైవ్‌స్టార్ రిసార్ట్, సెయిలింగ్ క్లబ్‌ను అభివృద్ధి చేయనున్నాయి. వీరికి ప్రభుత్వం 6.69 ఎకరాల భూమిని 66 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చి రాయితీలు అందించనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా మరో 196 మందికి ఉపాధి లభించనుంది.శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో బెంగళూరుకు చెందిన అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) రూ.425.20 కోట్లతో మెగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రం (బేస్ క్యాంప్) ఏర్పాటు చేయనుంది. పెనుకొండలోని గణగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం సమీపంలో ఈ కేంద్రాన్ని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 119.50 ఎకరాల భూమిని లీజుకు ఇవ్వాలని నిర్ణయించింది. దీని ద్వారా ఏకంగా 1,035 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్టులన్నింటికీ ప్రభుత్వం పలు రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని పర్యాటక శాఖను ఆదేశిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఏపీ ప్రభుత్వం సంక్రాంతి కానుక.. 5.7 లక్షల మందికి లబ్ధి..

అమరావతి :ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు సంక్రాంతి కానుక అందించింది. ఉద్యోగులతో పాటు వివిధ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు తీపికబురు వినిపించింది. ఉద్యోగులకు డీఏ, డీఏ బకాయిలతో పాటుగా కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులను ఆర్థిక శాఖ క్లియర్ చేసింది. మొత్తం 5.7 లక్షల మందికి ఉపయోగపడేలా రూ.2653 కోట్ల నిధులు విడుదల చేసింది. ఇందులో ఉద్యోగులకు సంబంధించి డీఏ, డీఏ ఎరియర్స్, సరెండర్ లీవ్స్‌తో పాటుగా కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది, సంక్రాంతి పండుగ వేళ సుమారు ఐదున్నర లక్షల మందికి ఉపయోగపడేలా కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు సంక్రాంతి కానుక ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏతో పాటుగా కాంట్రాక్టర్లకు వివిధ రకాల పెండింగ్ బిల్లులను ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ క్లియర్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, డీఏ ఎరియర్స్‌తో పాటుగా కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించటం కోసం రూ.2,653 కోట్ల నిధులు విడుదల చేసింది.ఇందులో పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్ ఎరియర్స్ చెల్లింపుల కోసం రూ.1,100 కోట్లు, పోలీసుల సరెండర్ లీవ్స్ చెల్లింపుల కోసం రూ.110 కోట్లతో పాటుగా సాస్కి, ఈఏపీ, నాబార్డ్, సీఆర్ఐఎఫ్ పనులకు సంబంధించి కాంట్రాక్టర్ల చెల్లింపుల కోసం రూ.1,243 కోట్లను ఏపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మొత్తం 5.7 లక్షల మందికి లబ్ధి కలగనుంది. మరోవైపు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పండుగ వేళ ప్రభుత్వం తమకు శుభవార్త చెప్పిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.మరోవైపు సంక్రాంతి పండుగ వేళ మందుబాబులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఏపీ ఎక్సైజ్ శాఖ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కొన్ని రకాల లిక్కర్ బాటిళ్ల మీద పది రూపాయలు పెంచిన ఏపీ ఎక్సైజ్ శాఖ.. అన్ని సైజుల బాటిల్స్ మీద పది రూపాయలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రూ.99 (180 ఎం. ఎల్) ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ , బీరు, వైన్, ఆర్‌టీడీలకు వీటి నుంచి మినహాయింపు ఇచ్చారు.

## పండగ పూట మందుబాబులకు షాక్.. భారీగా పెరిగిన ధరలు..


అమరావతి : సంక్రాంతి పండుగ వేళ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యం ప్రియులకు షాక్ ఇచ్చింది. రూ.99 ఎంఆర్‌పీ మినహా అన్ని రకాల మద్యం ధరలను రూ.10 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పెంపుతో ప్రభుత్వానికి ఏటా రూ.1,391 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని అంచనా. అయితే, బార్లపై అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ రద్దు చేయడంతో ప్రభుత్వ ఖజానాకు రూ.340 కోట్ల ఆదాయం తగ్గే అవకాశం ఉంది.సంక్రాంతి పండుగ వేళ మందుబాబులకు ప్రభుత్వం షాకిచ్చింది. మద్యం ధరలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ పెంపు అన్ని రకాల బ్రాండ్లపై వర్తించదని తెలిపింది. ప్రస్తుతం ఉన్న ధరను ఒకేసారి రూ.10 పెంచింది. ప్రభుత్వ నిర్ణయం పట్ల మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పెంపు ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.సంక్రాంతి పండుగ వేళ మందుబాబులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. మద్యం ధరలను ఒక్కసారిగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఒకేసారి ఏకంగా రూ.10 పెంచింది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.99 ఎంఆర్‌పీ ఉన్న మద్యం బాటిళ్లను మినహాయించి, మిగిలిన అన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరలను పెంచింది. ఒక్కో సీసా ఎంఆర్‌పీ ధర



మీద రూ.10 పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు బీర్, వైన్, ఐఎంఎఫ్ఎల్ , ఎఫ్ఎల్ వంటి అన్ని రకాల మద్యంపై వర్తిస్తుందని అధికారులు తెలిపారు.ఇదే సమయంలో బార్లపై విధిస్తున్న అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ (ను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో బార్లకు ఈ అదనపు పన్ను ఉండటం వల్ల, వైన్ షాపులతో పోలిస్తే బార్లలో మద్యం రేట్లు ఎక్కువగా ఉండేవి. ఈ ధరల వ్యత్యాసంపై బార్ల యజమానులు ఎప్పటి నుంచో అభ్యంతరం వ్యక్తం చేస్తూ వస్తున్నారు. దీనిపై ప్రభుత్వం తాజాగా సానుకూల నిర్ణయం తీసుకుంది.ఇప్పుడు అదనపు ఏఆర్ఈటీని రద్దు చేయడంతో బార్లు, వైన్ షాపులకు సరఫరా చేసే మద్యం ధరలు సమానంగా మారనున్నాయి. అయితే ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.340 కోట్ల మేర ఆదాయం తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.దీంతో పాటు మద్యం రిటైల్ షాపుల యజమానులకు ఇచ్చే మార్జిన్‌ను కూడా స్వల్పంగా పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, రూ.99 లోపు ధర ఉన్న మద్యం బాటిళ్లపై రిటైలర్ మార్జిన్ 1 శాతం పెరగనుంది. దీనివల్ల రిటైల్ షాపుల యజమానులకు కొంతమేర లాభం కలగనుంది. ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్‌తో పాటు తక్కువ ధరలో లభించే బీరు, వైన్ బాటిళ్లపై కూడా ఈ మార్జిన్ పెంపు వర్తిస్తుంది.మద్యం ధరలు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సుమారు రూ.1,391 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి లాభం కలగనుండగా, పండుగ పూట స్నేహితులు, బంధువులతో కలిసి మద్యం సేవించి పార్టీ చేసుకోవాలనుకునే వారికి ఈ నిర్ణయం కొంత నిరాశ కలిగించేలా ఉంది.

## సీఎం చంద్రబాబు నాయుడికి భారీ ఊరట.. ఆ కేసు క్లోజ్..

అమరావతి :చంద్రబాబు నాయుడికి భారీ ఊరట లభించింది. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో నమోదైన స్కిల్ డెవలప్‌మెంట్ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు మూసివేసింది. 37 మందిపై విచారణ నిలిపివేస్తూ, సీఐడీ తుది నివేదికను ఆమోదించింది. రూ.371 కోట్ల నిధుల దుర్వినియోగం ఆరోపణలతో నమోదైన ఈ కేసులో చంద్రబాబు 53 రోజుల పాటు జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. కోర్టు తీర్పుతో ఆయనకు ఊరట లభించింది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి భారీ ఊరట లభించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయనపై నమోదైన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయనపై నమోదైన కేసును ఏసీబీ కోర్టు మూసివేసింది. ఈ కేసులో మొత్తం 37 మందిపై విచారణను నిలిపివేస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు విచారణపై సీఐడీ సమర్పించిన తుది నివేదికను విజయవాడ ఏసీబీ కోర్టు ఆమోదించింది. దాని ప్రకారం.. చంద్రబాబు నాయుడిపై కేసును క్లోజ్ చేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది.గతంలో ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. 2014 సమయంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. స్కిల్ డెవలప్‌మెంట్‌లో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ ఆయనపై ఈ కేసు నమోదైంది. ఈ కేసులో భాగంగా చంద్రబాబు నాయుడు సుమారు 53 రోజుల పాటు జైలు జీవితం గడిపారు. ఈ కేసులో రూ. 371 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగిందని సీఐడీ ఆరోపించింది. ఈ కేసులో చంద్రబాబు ఏ37 (అ37) నిందితుడిగా ఉన్నారు.ఈ కేసు విచారణ సందర్భంగా తాజాగా విజయవాడ ఏసీబీ కోర్టు.. "మిస్టేక్ ఆఫ్ ఫాక్ట్సు (వాస్తవాల పొరపాటు)గా పేర్కొంటూ నిందితులపై విచారణను నిలిపివేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అజయ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసినట్లు తెలిపింది. ఈ పిటిషన్‌లో తుది నివేదికపై వాదనలు వినాలంటూ ఆయన కోరారు. కోర్టు తీర్పుతో చంద్రబాబు నాయుడికి భారీ ఊరట లభించింది.గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో.. చంద్రబాబు నాయుడుపై స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసు నమోదైంది. ఈ స్కామ్‌లో సుమారు రూ. 371 కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయని సీఐడీ ఆరోపించింది. ఈ కేసులో చంద్రబాబును నిందితుడిగా పేర్కొంటూ, 2023 సెప్టెంబర్ 9న సీఐడీ అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. దీనిపై టీడీపీ ఏసీబీ కోర్టులో,



హైకోర్టులో న్యాయ పోరాటం చేసింది.ఈ కేసులో భాగంగా చంద్రబాబు నాయుడు 53 రోజుల పాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్నారు. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో 2023 అక్టోబర్ 31న చంద్రబాబు జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. ఆ తర్వాత కూడా చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని గత వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. దీంతో చంద్రబాబుకు ఊరట లభించింది.

## సర్కార్ కీలక ప్రకటన.. అక్కడ భోగి మంటలు నిషేధం.. హెచ్చరికలు జారీ

అమరావతి : సంక్రాంతి సందడి మొదలైంది. అయితే, విశాఖపట్నంలో భోగి మంటలపై అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. రోడ్లపై భోగి మంటలు వేయరాదని, పర్యావరణాన్ని కాపాడటమే దీని వెనుక ముఖ్య ఉద్దేశ్యమని జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. పాత టైర్లు, కాలుష్యం కలిగించే వస్తువులతో మంటలు వేయవద్దని సూచిస్తూ, బహిరంగ ప్రదేశాల్లోనే మంటలు వేయాలని కోరారు. ఆదేశాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలంతా జీవీఎంసీతో సహకరించాలని కోరారు.తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పండుగను చాలా ఘనంగా జరుపుకుంటారు. పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారితో బస్సులు, రైళ్లు కిటకిటలాడుతున్నాయి. సంక్రాంతి పండుగలో తొలి రోజైన భోగి నాడు.. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా జనాలు పెద్ద ఎత్తున భోగి మంటలు వేస్తుంటారు. ఈ క్రమంలో భోగి మంటలపై అధికారులు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. కొన్ని చోట్ల రోడ్లపై భోగి మంటలు వేయడంపై నిషేధం విధించారు.భోగి పండుగ సందర్భంగా రోడ్లపై భోగి మంటలు వేయవద్దని విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



నగరంలో పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రోడ్లపై భోగి మంటలు వేయవద్దని, ముఖ్యంగా పాత టైర్లు, ప్లాస్టిక్ వంటి కాలుష్యం కలిగించే వస్తువులతో మంటలు వేయవద్దని సూచించారు. పండుగను బాధ్యతాయుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు.పర్యావరణ హితమైన, కాలుష్య రహిత విశాఖపట్నం కోసం జీవీఎంసీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. రోడ్లపై భోగి మంటలు వేయడం వల్ల తారు కరిగి, రోడ్లు దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల జీవీఎంసీకి ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, నగర అందం దెబ్బతింటుందని ఆయన వివరించారు. భోగి పండుగ సందర్భంగా మంటలు వేయడానికి బహిరంగ ప్రదేశాలు, మైదానాలు లేదా ఖాళీ స్థలాలను ఎంచుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆదేశాలను ఉల్లంఘించి, రోడ్లపై భోగి మంటలు వేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రోడ్లపై కాకుండా, నిర్దేశించిన బహిరంగ ప్రదేశాలలో భోగి మంటలు వేయడం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని సివిక్ బాడీ సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా, వార్డు కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థలు, నివాస సంక్షేమ సంఘాలు (=ఔూ) తమ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ కోరారు. భోగి మంటలను రోడ్లపై కాకుండా బహిరంగ ప్రదేశాలలో వేయడం ద్వారా పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణానికి మద్దతిచ్చినవారవుతారని ఆయన నొక్కి చెప్పారు.ఈ సూచనలను పాటించడం ద్వారా మన నగరాన్ని మరింత అందంగా, పరిశుభ్రంగా ఉంచుకోవచ్చు. భోగి పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకుందాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# Hosur Airport: How Bengaluru Airport's Growth Will Make 150-km Rule Irrelevant




The growth of the Bengaluru's Kempe Gowda International Airport will eventually clear path for Tamil Nadu's ambitious greenfield project in Hosur.Well, the Union government's latest clarification on the much-debated 150-km airport policy has quietly opened a major window of opportunity for Hosur, turning what once looked like a regulatory hurdle into a potential growth story for northern Tamil Nadu.Union Civil Aviation Minister Ram Mohan Naidu has made it clear that the 150-km aerial distance rule was never meant to permanently block the development of new airports near existing ones. Instead, it is a guiding principle to protect the operational viability of an airport during its growth phase. Once that airport reaches or begins to approach saturation, the restriction effectively loses its relevance.Speaking after a validation flight to Bhogapuram airport near Visakhapatnam, the minister underlined that the Ministry of Civil Aviation is now actively encouraging states to plan second airports in fast-growing urban regions. "When it comes to the 150 km radius policy, it is a policy that guides the initiation of airport development. Once capacity is saturated, the clause no longer applies. There is an opportunity for the State to cater to a second airport," he said. In other words, the rule is not a roadblock, but a safeguard - and once demand outgrows supply, expansion becomes not just permissible but necessary.This clarification is particularly significant for the proposed Hosur Airport in Tamil Nadu, located close to Bengaluru's Kempegowda International Airport. Bengaluru has emerged as one of India's fastest-growing aviation hubs, handling about 41 million passengers in the 2024-25 financial year alone. With double-digit growth in both domestic and international segments, the airport is already moving rapidly towards its present capacity of around 55 million passengers per annum.At the current growth trajectory, Kempegowda International Airport could touch - and even exceed - this capacity in just about three years. While the airport operator BIAL has announced ambitious plans to scale up to 100 million passengers per annum, infrastructure expansion of this magnitude takes time, regulatory approvals, and massive capital investment. In the interim, congestion pressures are likely to rise, making a complementary airport in the Bengaluru-Hosur region not just desirable, but strategically sound.This is where Hosur's location becomes a major advantage rather than a complication. Positioned on the Tamil Nadu-Karnataka border and already a booming industrial hub with strong road and rail connectivity to Bengaluru, Hosur can naturally function as a secondary aviation gateway. It can serve not only northern Tamil Nadu but also relieve pressure on Bengaluru by handling part of the region's growing passenger and cargo traffic.Importantly, Minister Naidu's statement suggests that the 150-km rule will not stand in the way once Bengaluru's airport approaches saturation. The policy, as he explained, is meant to ensure "operational stability" of the first airport, not to prevent the development of a second when demand clearly exceeds capacity. That interpretation gives Tamil Nadu a strong policy backing to push forward with the Hosur project.On the ground, preparations are already under way. The Tamil Nadu Industrial Development Corporation (TIDCO) had, as early as December 2021, appointed consultants to identify suitable sites for an airport in Hosur capable of handling around 30 million passengers a year. Two locations were shortlisted - the existing airstrip at Belakondapalli and its surrounding areas, and another cluster covering Muthali and neighbouring villages in Hosur and Shoolagiri taluks. A detailed report was subsequently submitted to the Airports Authority of India (AAI), and land acquisition has already begun. As of now, about 845 acres have been acquired out of the planned 2,980 acres.While some farmers from 12 villages have raised concerns and sought clarity from the state government, the larger picture remains strongly in Hosur's favour. A modern international airport would bring jobs, better connectivity, industrial investment, and global visibility to the region. For Hosur - already known as the "Little England" of Tamil Nadu due to its industrial profile - the airport could be the next big leap, transforming it into a major logistics, manufacturing, and aviation hub.

# Historic First: Union Budget 2026 to Be Presented on a Sunday, Confirms Om Birla




In a historic departure from convention, the Union Budget for 2026 will be presented on a Sunday. Lok Sabha Speaker Om Birla confirmed on Monday that Finance Minister Nirmala Sitharaman will table the budget in Parliament on February 1, 2026, at 11 a.m.This marks the first time in recent memory that the nation's most significant financial document will be released on a Sunday.Sitharaman, who has already presented seven budgets since assuming office, will be delivering her eighth consecutive budget. Her stewardship of the country's finances has become a defining feature of the Narendra Modi government, and the upcoming presentation is expected to draw keen attention from policymakers, industry leaders, and citizens alike.The announcement follows Union Parliamentary Affairs Minister Kiren Rijiju's declaration last week regarding the schedule for the Budget Session of Parliament. Rijiju revealed that the session will run in two phases between January 28 and April 2, 2026. The first phase will conclude on February 13, while the second will resume on March 9.Budgets in India have traditionally been presented on weekdays, with February 28 long serving as the customary date until the Modi government shifted it to February 1 in 2017. The only comparable instance occurred in 1999, when the budget was advanced by a day because February 28 fell on a Sunday.This year's decision, however, is unique in that the government has chosen to proceed with the presentation on the weekend itself rather than rescheduling.Speaker Birla defended the move, emphasizing the responsibility of elected representatives to serve without regard to weekends or holidays. "Elected representatives are public servants and they are expected to work on all days without taking a break," he remarked, underscoring the symbolic importance of maintaining the designated date despite it coinciding with a Sunday.Ordinarily, Parliament does not convene on Saturdays or Sundays except under special circumstances. The decision to hold the budget presentation on February 1 reflects the government's commitment to consistency and continuity in fiscal planning.The Budget Session, the first parliamentary session of the calendar year, traditionally begins with the President's address to a joint sitting of both Houses. President Droupadi Murmu has approved the summoning of Parliament for this year's session, which will span over two months. Following the President's speech, legislative and financial business will be taken up, culminating in the presentation of the Union Budget.The Budget Session is a cornerstone of India's parliamentary calendar, followed by the Monsoon Session in July-August and the Winter Session in November-December. Each session plays a crucial role in shaping the legislative agenda, but the Budget Session holds particular significance as it sets the financial direction for the year ahead.With the unusual timing of this year's presentation, anticipation is high. The Union Budget not only outlines government expenditure and revenue but also signals policy priorities and economic strategies. As India continues to navigate global uncertainties and domestic challenges, the 2026 budget is expected to provide clarity on fiscal discipline, growth initiatives, and welfare measures.For citizens, the Sunday presentation may even prove convenient, allowing more people to follow the announcements live without weekday work commitments. What remains unchanged, however, is the weight of expectation: the Union Budget continues to be one of the most closely watched events in the country's political and economic calendar.

# Supreme Court Issues Strong Warning to States Over Rising Stray Dog Attack Cases



The Supreme Court is considering strict action on stray dog attacks, signalling that states may soon pay “heavy compensation” for every reported bite and death. The court also indicated that people and organisations feeding stray dogs could share liability when attacks leave a “lifelong” physical or psychological impact.During the latest hearing on the stray dogs and cattle issue, the three-judge bench asked why unowned dogs are allowed to wander freely and chase people. The judges questioned the lack of effective control measures, especially when children and older citizens face serious risk on streets and highways.According to law portal Bar and Bench, the bench stated: “For every dog bite, for every death, we will be likely fixing heavy compensation for states for not making requisite arrangements. And also liability to dog feeders. You take them to your house, keep them, why should they be allowed to roam around, biting, chasing? The effect of a dog bite is lifelong,” highlighting possible financial penalties.The Supreme Court then examined accountability for organised feeding drives. The bench asked, “Who should be made responsible when a nine-year old child is killed by dogs who are fed by a particular organisation? Should the organisation not be made liable for damages?” The question points to potential civil responsibility for private groups.The ongoing case also covers cattle and other animals on public roads, with Justice Vikram Nath, Justice Sandeep Mehta and Justice NV Anjaria raising concerns about safety at busy locations. The court has been hearing multiple petitions that challenge as well as support tighter control on street dogs.On 7 November last year, the Supreme Court directed that stray dogs be removed from places like schools, hospitals, sports complexes, bus stands and railway stations. The order required that these animals be relocated to approved shelters, following proper sterilisation and vaccination, instead of being left near institutional campuses.The current debate follows an earlier hearing on 7 January, when the court heard arguments that kind treatment towards animals lowers aggression. Senior advocate Kapil Sibal, appearing for petitioners, submitted that “if one treats animals with empathy, they won't attack.” The bench remained unconvinced that mood-based behaviour could be predicted.Expanding on that point, Sibal added, “If you invade their space, they will attack,” stressing territorial instincts. Justice Vikram Nath replied that concerns go beyond bites to the fear created for pedestrians. “How can you identify? Which dog is in what mood in the morning, you don't know,” Justice Nath asked, underlining the unpredictability.The discussion also included possible practical responses to aggressive behaviour. Sibal proposed using local animal centres to manage such incidents, stating, “If there's an unruly dog, you call a centre. It will be sterilized and released back.” The court's stance on this approach, alongside compensation and liability, will shape future rules on street dogs across India.

# Apple Picks Google, Big Blow To ChatGPT Now?




The evolution of artificial intelligence at the fundamental level in smartphones has reached a new high. And now the latest development are suggesting that Apple could have delivered a big blow to ChatGPT.Apple choosing Google Gemini as the backbone for its upcoming AI powered Siri is a major strategic signal, but it is not the death blow to OpenAI that headlines suggest. Apple's decision appears driven less by who has the flashiest chatbot and more by who best aligns with Apple's long term priorities.Privacy first architecture, tight operating system level control, and deep optimization with Apple silicon matter more to Cupertino than public facing AI popularity. Google's Gemini, designed to scale across devices and run efficiently in controlled environments, fits that philosophy well. This move does not mean ChatGPT or OpenAI are falling behind. In fact, ChatGPT still dominates consumer mindshare, developer adoption, and real world usage across education, work, and creative industries.OpenAI's strength lies in being platform neutral and rapidly iterating products directly for users, something Apple does not typically allow inside its ecosystem. What this really represents is Apple avoiding dependence on a single AI supplier while keeping maximum control over Siri's evolution. It is a business decision, not a verdict on intelligence leadership.For OpenAI, the bigger war is not Siri. It is enterprise adoption, autonomous agents, developer tools, and becoming the default AI layer of the internet. On those fronts, ChatGPT remains far ahead.

# All Set: Trump To Start Military Action On This Country Now!



The President of United United States, Donald Trump has been taking British significant action against global countries which are operating against his will. The recent conquering of Venezuela is an indication of the same.Coming to the topic now, it has been officially communicated that Donald Trump is reportedly planning to use the military action against another new country. The country in discussion here is Iran and it has been communicated by the United States authorities that any of their natives who are currently in Ira must leave immediately.This comes in the context of the ongoing speculations about the possible military action that Trump could be taking against Iran in the next couple of days. Along with the administration in the United States has officially communicated that any country doing business with Iran will have to pay additional 25% effective immediately.Effective immediately, any Country doing business with the Islamic Republic of Iran will pay a Tariff of 25% on any and all business being done with the United States of America. This Order is final and conclusive, the communication from the White House stated. All the indications are clearly pointing at a potential military operation that Trump could be processed against Iran now. The situation is going to be particularly detrimental once Donald Trump initiates the action against the country.

# 100,000 U.S. Visas Revoked: What's Happening?





The United States authorities have been going very hard against the immigration policies, and they have now taken a very significant step when it comes to revoking the existing visas. The United States has launched one of its most aggressive immigration enforcement drives in recent years, with the State Department confirming that more than 100000 visas have been revoked.This sweeping action is part of a wider crackdown aimed at tightening border security and enforcing immigration laws more strictly, especially after repeated concerns over visa misuse and criminal activity. Officials revealed that a significant portion of the revoked visas belonged to individuals who had encounters with US law enforcement after entering the country. These include cases ranging from overstaying visa limits to involvement in criminal offenses.Student visas and specialized work visas have also been heavily affected, sending shockwaves through international student communities and skilled worker groups. The move signals a clear policy shift by Washington toward stricter vetting and continuous monitoring of foreign nationals, even after visas are granted. Authorities stressed that visas are a privilege, not a right, and can be withdrawn at any time if rules are violated.While supporters argue the crackdown is necessary to protect national security and uphold the rule of law, critics warn it could create fear among legal migrants and damage America's image as a destination for global talent. The decision is already influencing immigration strategies worldwide, with many countries closely watching how the US balances enforcement with openness in the coming months.

# Is America Screwed? SC Verdict Leaves Trump Shaking?




The United States government could be in for a massive shock, considering the latest development as the President of the country Donald Trump himself is absolutely shaken up by the series of events.Donald Trump's aggressive tariff policy is now under serious threat as the US Supreme Court weighs in on whether his administration overstepped its authority. The case has created nervousness within political and business circles because a negative verdict could have massive financial consequences for the United States. Trump has publicly admitted his fears, warning that if the court strikes down the tariffs, the government may be forced to return enormous sums of money already collected from import duties.According to Trump, this would not be a simple refund exercise. He argued that once companies and foreign governments that altered investments or supply chains to cope with the tariffs start filing claims, the situation could spiral out of control. The total liability, he claimed, could run into trillions of dollars, creating economic chaos and administrative confusion on an unprecedented scale. Trump dismissed suggestions that the process would be manageable, calling such views naive and disconnected from reality.Framing the tariffs as a national security measure, Trump stressed that a ruling against them would severely weaken America's position. He bluntly stated that if the Supreme Court rules against the country on this issue, the fallout would be disastrous. With the final judgment still pending, uncertainty looms over global trade, financial markets, and US economic policy.

# Is Hyderabad Vacant After Sankranthi Exodus?



Sankranti season is usually regarded as other profitable all sectors. Particularly, the kind of outbound traffic that is registered during the Sankranti season is indication of the settler population leaving the state for festival.In this context, the latest developments and videos on social media have been indicating that a large population associated with Hyderabad city has left the premises. It was reported that Hyderabad got nearly vacated during Sankranti festival season.But in reality, it turned out to be that the Sankranti festivities have had a small impact on the Hyderabad city, traffic and population, but at large, the situation largely remains the same. Except for regular school & college traffic, everything is the same. Even most offices are functioning normally.A few lakh cars off the Hyderabad roads doesn't mean the city is empty. This is a Megacity now with more than a crore people living here and 1-2 percent going away for festival doesn't make much difference.After reading news stories & media reports like these went to Kukatpally yesterday afternoon and it was full. Yes, there are a wee bit less madness on the roads but it is still the same insanely crowded Kukatpally. A cousin went to shop and gave up & got back home because every place is so full! It is a stretch to say that Hyderabad is empty when settler dominant areas like Kukatpally & Manikonda are still crowded.







# మిఛెల్ స్టార్క్ భార్య షాకింగ్ డెసిషన్




ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ జట్టు స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ అలిస్సా హీలీ షాకింగ్ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ కు మూలస్తంభంలా నిలిచిన అలీస్సా హీలీకి భారత్ లో ఉన్న స్టార్ డమ్ అంతా ఇంతా కాదు. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో వికెట్ కీపర్ పాత్రకు కొత్త నిర్వచనాన్ని ఇచ్చారు. ఇప్పుడామె అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికారు. మార్చిలో భారత్‌తో స్వదేశంలో జరిగే సిరీస్ అనంతరం రిటైర్మెంట్ కానున్నారు. దీంతో 15 సంవత్సరాల సుదీర్ఘ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు తెరపడనుంది.'విల్లో టాక్ణ పాడ్‌కాస్ట్‌లో హీలీ ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్ తో జరగబోయే సిరీస్ తనకు చివరిదని అన్నారు. ఇంకొంత కాలం పాటు కొనసాగాలనే ఆసక్తి ఉన్నప్పటికీ.. ఇన్ని రోజులూ తనను నడిపించిన పోటీతత్వం, వేగం తగ్గిందని భావిస్తున్నట్లు చెప్పారు. తన కేరీర్ ను ముగించడానికి ఇదే సరైన సమయమని స్పష్టం చేశారు. టీ20 ప్రపంచ కప్ సన్నాహాల కోసం ఫిబ్రవరి 15న సిడ్నీలో ప్రారంభమయ్యే మూడు టీ20లకూ హీలీ దూరం కానున్నారు.ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ మిచెల్ స్టార్క్ భార్యగా, ఇయాన్ హీలీ మేనకోడలిగానూ హీలీకి గుర్తింపు ఉంది. మార్చిలో పెర్త్‌లోని వాకా గ్రౌండ్‌లో జరిగే మూడు వన్డేలు, ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు ఆమె కేప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ సిరీస్ తో అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకోనున్నారు హీలీ. 2010లో 19 ఏళ్ల వయసులో క్రికెట్ లో అరంగేట్రం చేశారామె. మహిళల క్రికెట్‌లో కీలక ప్లేయర్ గా ఎదిగారు. 7,000కు పైగా అంతర్జాతీయ పరుగులు సాధించార.2022 వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో 170 నాటౌట్‌తో రికార్డు సృష్టించారు. ఇది ఏ ఐసీసీ ప్రపంచ కప్ ఫైనల్‌లోనైనా అత్యధిక వ్యక్తిగత స్కోరు. వికెట్ కీపర్‌గా మహిళల టీ20లలో అత్యధిక డిస్మిసల్స్ రికార్డు కూడా హీలీదే. వన్డేలలోనూ ఆమె టాప్ లీడర్. హీలీ కెరీర్‌లో ఎనిమిది ఐసీసీ ప్రపంచ కప్ టైటిల్స్ గెలిచారు. 2018, 2019లో ఐసీసీ ఉమెన్స్ టీ20 ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు.2019లో బెలిండా క్లార్క్ అవార్డు అందుకున్నారు. మెగ్ లానింగ్ రిటైర్‌మెంట్ తర్వాత 2023లో కెప్టెన్సీ చేపట్టిన హీలీ 2025లో ఇంగ్లాండ్‌పై 16–0తో చారిత్రాత్మక యాషెస్ వైట్‌వాష్ సాధించారు. కెప్టెన్‌గా 80 శాతం విజయాలను ఆమె నమోదు చేశారు. రిటైర్మెంట్ తర్వాత ఆమె మీడియా, బ్రాడ్‌కాస్టింగ్ రంగంలోకి అడుగు పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే కామెంటేటర్ గా ఆమెకు మంచి పేరుంది.

# అతనివి పిచ్చి కూతలు.. కోహ్లీని మించిన ఆటగాడు లేడు: కైఫ్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఈజీ ఫార్మాట్‌ను ఎంచుకున్నాడని వివాదాస్పద కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ఘాటుగా స్పందించాడు. సంజయ్ మంజ్రేకర్‌వి పిచ్చి కూతలు అని మండిపడ్డాడు. ప్రపంచంలోనే విరాట్ కోహ్లీ అత్యుత్తమ ఆల్ ఫార్మాట్ ప్లేయర్ అని, అతనికి దరిదాపుల్లో కూడా ఎవరూ లేరని స్పష్టం చేశాడు. అయినా క్రికెట్‌లో ఏ ఫార్మాట్ కూడా అంత సులువు కాదని అభిప్రాయపడ్డాడు.ఓ చర్చా కార్యక్రమంలో విరాట్ కోహ్లీపై సంజయ్ మంజ్రేకర్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లీ సులువైన ఫార్మాట్ ఎంచుకున్నాడని చులకనగా మాట్లాడాడు. తన లోపాలను సరిదిద్దుకోకుండా టెస్ట్‌లకు వీడ్కోలు పలికాడని అభిప్రాయపడ్డాడు. జోరూట్, కేన్ విలియమ్సన్, స్టీవ్ స్మిత్ టెస్ట్‌ల్లో రాణిస్తుంటే.. కోహ్లీ తప్పుకున్నాడని, అతని నిర్ణయం తనకు నచ్చలేదన్నాడు.విరాట్ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించినా బాగుండేదని, టాపార్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డేల్లో కొనసాగుతూ తనను మరింత నిరాశకు గురి చేశాడని మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. కోహ్లీ అన్న వికాస్ కోహ్లీ అయితే మంజ్రేకర్ పేరు ప్రస్తావించకుండా ఘాటుగా కామెంట్స్ చేశాడు. కోహ్లీ పేరు ఎత్తనిది పూట గడవదని మండిపడ్డాడు.తాజాగా రవి బిష్త్ అనే యూట్యూబర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యలపై కైఫ్ మండిపడ్డాడు. 'ప్రపంచంలోనే అన్ని ఫార్మాట్లలో విరాట్ కోహ్లీ అత్యుత్తమ ఆటగాడు. అతనికి దరిదాపుల్లో కూడా మరే ఆటగాడు లేడు. మీరు ఎవరి పేరు చెప్పినా.. వారు కోహ్లీ దరిదాపుల్లోకి కూడా రాలేరు.ఇక అతను కష్టతరమైన ఫార్మాట్ నుంచి వైదొలిగాడని చెప్పే వారికి నేను ఒకటే చెప్పదలుచుకున్నాను. విరాట్ కోహ్లీ ఆ కష్టతరమైన ఫార్మాట్‌లో కూడా 9,000 పైగా పరుగులు చేసి, 30 సెంచరీలు సాధించి తనను తాను నిరూపించుకున్నాడు. కాబట్టి, అతను కష్టమైన ఫార్మాట్‌ను వదిలేసి సులువైన ఫార్మాట్‌ను ఎంచుకున్నాడని అనడం మూర?త్వమే అవుతుంది. క్రికెట్‌లో ఏ ఫార్మాట్ కూడా సులువు కాదు.'అని కైఫ్ స్పష్టం చేశాడు.న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో విరాట్ కోహ్లీ 93 పరుగులు చేసినా.. సెంచరీ చేయలేదని ఫ్యాన్స్ బాధపుడుతున్నారని కైఫ్ అన్నాడు. 'మ్యాచ్ సందర్భంగా ఓ పిల్లాడు 'కోహ్లీ సెంచరీ చేయకుంటే .. నేను వారం రోజులు అన్నం తినను'అని రాసి ఉన్న ప్లకార్డ్ పట్టుకున్నాడు. విరాట్ కోహ్లీ ప్రస్తావన రాగానే.. అభిమానులు సెంచరీ గురించే చర్చిస్తున్నారు. ఇది విరాట్ నెలకొల్పిన ప్రమాణాలు, అతనిపై అభిమానులు పెట్టుకున్న అంచనాను సూచిస్తోంది. కోహ్లీ 93 పరుగులతో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేశాడు. అయినా అభిమానులు సెంచరీ చేయలేదని బాధపడుతున్నారు.'అని మహమ్మద్ కైఫ్ అన్నాడు.

# వెంకీ ఎందుకు స్పెషల్ అంటే..?



విక్టరీ వెంకటేష్ లాస్ట్ సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం అంటూ వచ్చి సూపర్ హిట్ కొట్టాడు. ఈ సంక్రాంతికి ఆయన సినిమా లేదు కదా అనుకున్న ఫ్యాన్స్ కి మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ సినిమాతో సర్ ప్రైజ్ ఇచ్చాడు. అనిల్ రావిపూడి ఎలా వెంకీని ఎం.ఎస్.జి లో తీసుకొచ్చాడో కానీ సినిమాకు వెంకటేష్ కూడా అదనపు ఆకర్షణ అయ్యాడు. చిరంజీవి అంటే విపరీతమైన అభిమానం ఉన్న వెంకటేష్ ఇలా మెగా బాస్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం తెలుగు సినీ లవర్స్ కి సూపర్ జోష్ అందిస్తుంది.వెంకటేష్ ఇప్పుడే కాదు ఎప్పటి నుంచో మల్టీస్టారర్స్ కి తాను రెడీ అనేశాడు. రామ్ తో కలిసి మసాలా సినిమా చేశాడు వెంకటేష్. ఆ సినిమా అంత గొప్ప రిజల్ట్ అందుకోలేదు. ఆ తర్వాత మహేష్ తో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చేశాడు. ఆ సినిమాలో వెంకటేష్, మహేష్ ఇద్దరు స్టార్స్ గా కాకుండా జస్ట్ యాక్టర్స్ గా అలరించారు. ఇక పవన్ కళ్యాణ్ తో గోపాల గోపాల సినిమా చేసి ఆడియన్స్ ని మెప్పించారు.ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవితో కలిసి అదరగొట్టారు. సినిమాలో వెంకీ వచ్చేంత వరకు ఒక లెక్క అయితే వెంకటేష్ వచ్చాక చిరు, వెంకీ అలా ఇద్దరు లెజెండరీ యాక్టర్స్ ని తెర మీద చూస్తుంటే ఇది కదా సినీ లవర్స్ కోరుకునేది అన్నట్టుగా ఉంది. వెంకటేష్ ఓ పక్క తన సోలో సినిమాలతో తన ఫ్యాన్స్ ని అలరిస్తూనే ఉన్నాడు. లాస్ట్ ఇయర్ సంక్రాంతికి వస్తున్నాం లాంటి సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకున్నాడు. ఆ హిట్ జోష్ మర్చిపోకముందే మన శంకర వరప్రసాద్ తో మళ్లీ మరో సూపర్ హిట్ ఇచ్చాడు.వెంకటేష్ మాత్రమే ఇలా ఎలాంటి ఈగో లేకుండా ఎలాంటి రోల్ కి అయినా స్క్రీన్ స్పేస్ ఎంత తక్కువ ఉన్నా చేయగలడు. తన ఫ్యాన్ బేస్ తెలిసినా కూడా ఫ్యాన్స్ తనని ఎలా అయినా యాక్సెప్ట్ చేస్తారన్న నమ్మకంతోనే వెంకీ సార్ ఇలాంటి ప్రయత్నాలు చేస్తారని చెప్పొచ్చు. చిరుతో వెంకీ కలిసి చేసిన హంగామా ఎం.ఎస్.జి కి స్పెషల్ ఎట్రాక్షన్ అయ్యింది.మన శంకర వర ప్రసాద్ చూస్తుంటే చిరు, వెంకీ తో సాధ్యమైంది కాబట్టి బాలయ్య, నాగార్జున కూడా కలిసి ఇలా నలుగురు హీరోలు కలిసి అదరగొట్టే సినిమా వచ్చే ఛాన్స్ కూడా ఉందనిపిస్తుంది. అనిల్ రావిపూడికి ఆ కెపాసిటీ ఉందని ప్రూవ్ చేసుకున్నాడు. మరి అలాంటి క్రేజీ మల్టీస్టారర్ ఏదైనా ప్లాన్ చేస్తారేమో చూడాలి. అలాంటి సినిమా వస్తే మాత్రం ప్రతి తెలుగు సినీ అభిమాని ఆ సినిమాను పండగ చేసుకునే ఛాన్స్ ఉంది.

# కూలి దెబ్బ కొట్టినా రెమ్యునరేషన్ తగ్గలేదా..?



కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తదుపరి సినిమా ఎవరితో ఉండబోతుందనే దానిపై సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. ముఖ్యంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో ఆయన ఒక సినిమా చేసే అవకాశం ఉందనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాకముందే, లోకేష్ తీసుకోబోయే పారితోషికం గురించి వస్తున్న వార్తలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి.నిజానికి లోకేష్ లియో, కూలీ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించినప్పటికీ, కంటెంట్ పరంగా ప్రేక్షకులను పూర్తిస్థాయిలో మెప్పించలేకపోయాయనే అభిప్రాయాలు ఉన్నాయి. సాధారణంగా ఒక దర్శకుడి సినిమాలకు మిక్స్ డ్ టాక్ వచ్చినప్పుడు వారి డిమాండ్ కొంత తగ్గుతుంది. కానీ లోకేష్ విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. బన్నీతో చేయబోయే సినిమా కోసం అతను తన రెమ్యూనరేషన్‌ను భారీగా పెంచేశారనే గాసిప్స్ వినిపిస్తున్నాయి.ఫిలిం నగర్ టాక్ ప్రకారం, రజినీకాంత్ సినిమాకు 50 కోట్లు తీసుకున్న లోకేష్, అల్లు అర్జున్ సినిమా కోసం ఏకంగా 75 కోట్లు డిమాండ్ చేస్తున్నారట. ఒకవేళ ఇదే నిజమైతే, సౌత్ ఇండియాలో అత్యధిక పారితోషికం తీసుకునే దర్శకుల జాబితాలో ఆయన చేరిపోతారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తుందని, లోకేష్ చెప్పిన లైన్ బన్నీకి నచ్చిందని అనుకుంటున్నప్పటికీ, ఇంకా ఏదీ ఫైనలైజ్ కాలేదు.మరోవైపు లోకేష్ తన 'ఖైదీ 2' ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టి మరీ ఈ సినిమా వైపు మొగ్గు చూపుతున్నారనే వార్తలు కూడా వస్తున్నాయి. రజినీకాంత్‌తో అనుకున్న మరో ప్రాజెక్ట్ సెట్ కాకపోవడం వల్లే ఈ క్రేజీ కాంబో లైన్ లోకి వచ్చిందని కొందరి అంచనా. అయితే బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమాతో బిజీగా ఉండటంతో, ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుంది అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది.సాధారణంగా ఇలాంటి పెద్ద కాంబినేషన్లు సెట్ అయ్యేటప్పుడు రెమ్యూనరేషన్ గురించి రకరకాల నంబర్లు బయటకు రావడం సహజం. ప్రస్తుతం వినిపిస్తున్న 75 కోట్ల నంబర్ లో ఎంత నిజం ఉందో తెలియదు కానీ, ఒకవేళ ఈ ప్రాజెక్ట్ ఓకే అయితే మాత్రం ఇది ఒక భారీ పాన్ ఇండియా ఫిల్మ్ అవుతుందనడంలో సందేహం లేదు. ఇక మరోవైపు బన్నీ లిస్టులో మరికొందరు దర్శకులు కూడా ఉన్నారు. రీసెంట్ గా త్రివిక్రమ్ తో మళ్ళీ కలవబోతున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపించింది. 1000 కోట్లతో మైథలజికల్ సినిమా చేయనున్నట్లు రకరకాల వార్తలు వచ్చాయి. అలాగే సందీప్ రెడ్డి వంగాతో కూడా ఓ సినిమా ఉంది. మరి ఈ లైనప్ లో లోకేష్ ఎప్పుడు కలుస్తాడో చూడాలి.

# సెటిలైపోయామనుకుంటే తొక్కుకుంటూ పోతారు!



సినిమా ఇండస్ట్రీ అంటే నాన్ గ్యారెంటీ జాబ్. ఏ శాఖలో చూసుకున్నా సెటిల్ అవ్వడం అంటూ ఉండదు. ఎంత ట్యాలెంట్ ఉన్నా కొత్త వాళ్లు వస్తూనే ఉంటారు. సీనియర్లను మించిన టెక్నీషియన్లు, నటీనటులతో ఎప్పటికప్పుడు పరిశ్రమ అప్ డెట్ అవుతూనే ఉంటుంది. ఆ పోటీని తట్టుకుని ముందుకెళ్లడమే ఇక్కడ కీలకం. ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతూ విరామం లేకుండా పనిచేస్తున్నప్పుడే అది సాధ్యమవుతుంది. ఇందులో ఏ శాఖ మినహాయింపు కాదు.ప్రత్యేకించి హీరోయిన్ల మధ్య పోటీ ఎలా ఉంటుంది? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఎంత మంది హీరో యిన్లు ఉన్నా రోజూ హీరోయిన్లు దిగుమతి అవుతూనే ఉంటారు. తెలుగు నుంచి పెద్దగా కాంపిటీషన్ లేనప్పటికీ ఇతర రాష్ట్రాల నుంచి పోటీ అన్నది తీవ్రంగా ఉంటుంది. ఒక్క సక్సెస్ ఆ నటిని ఎలాంటి స్థానానికైనా తీసుకెళ్లి కూర్చో బెట్టగలదు. తాజాగా హర్యానా బ్యూటీ మీనాక్షి చౌదరి ఇదే అంశంపై మాట్లాడింది. తన దృష్టిలో సినిమా అనేది ముగింపు లేని ప్రయాణం గా పేర్కొంది. స్థిరపడిపోయామని సంతృప్తి పడ్డామంటే? అక్కడితో కెరీర్ ముగిసినట్లే అవుతుందంది. కొత్త వారితో పోటీని ఎదుర్కొని ముందుకెళ్లాల్సిందే.అలా చేయలేకపోతో కొత్త వారు మన స్థానంలోకి వచ్చి కూర్చుంటారంది. అందుకే మీనాక్షి ఎప్పుడు స్థిరపడ్డాని అనుకోనంది. చేతిలో నిత్యం పని ఉండాలంటే? విభిన్న పాత్రలు పోషిస్తూ నిర్విరామంగా పరిగెడుతూనే ఉండాలంది. ఇంత మంది ఉన్న పరిశ్రమలో మనకే అవకాశాలు రావాలంటే? వాళ్ల చిత్రాలకు మనం ఉండటం వల్ల ఏదో ఉపయోగం ఉంటుందని దర్శక, నిర్మాతలు భావించాలి. వారు బలంగా నమ్మేలా చేయాలంది.అందు కోసం నటిగా వందశాతం కష్టపడినప్పుడే అది సాధ్యమవుతుంది. టైంపాస్ గా సినిమాలు చేద్దామంటే కెరీర్ కూడా అలాగే ముందుకు సాగుతుందని అభిప్రాయపడింది. ఈ సంక్రాంతి కి అమ్మడు 'అనగనగనా ఒక రాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో నవీన్ పోలిశెట్టికి జంటగా నటించింది. ఈ సినిమాపై మీనాక్షి కూడా చాలా ఆశలే పెట్టుకుంది. గత ఏడాది 300 కోట్ల విజయవంతమైన చిత్రం చేతిలో ఉన్నా మరో పెద్ద ప్రాజెక్ట్ అందుకోలేకపోయింది.ఈ నేపథ్యంలో నవీన్ సినిమాతో హిట్ అందుకుని నటిగా బిజీ అయ్యే ఆలోచనతో ముందుకు వెళ్లే ప్రణాళికతో కనిపిస్తోంది. కొత్త ఏడాది కొత్త ప్రేయత్నాలు పర భాషల్లో కూడా ప్రయత్నిస్తుంది. ఇప్పటి వరకూ టాలీవుడ్ పైనే దృష్టి పెట్టిన అమ్మడు సౌత్ లో ఇతర భాషలు సహా బాలీవుడ్ పైనా కాన్సంట్రేట్ చేస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM